



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

సంచిక : 264 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 14-1-2026 పేజీలు-8 | వెల: రూ. 5.00



## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్

- గిగ్ వర్కర్లపై ఒత్తిడి తగ్గించే విధంగా కీలక నిర్ణయం
- దీనిని తొలగిస్తూ కేంద్రం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,
టెన్ మినట్స్ ఛాలెంజ్‌పై కేంద్రం తీవ్రంగా స్పందించింది. దీనిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల బ్లింకిట్, జెమటో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లో డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్(డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోతున్నారు. ఈ అంశంపై కేంద్రం ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. క్విక్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లైన బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సంస్థలకు '10 నిమిషాల డెలివరీ' విధానం తొలగించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ.

-మిగతా 2 లో

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

## వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులు

- ఒక్క కుక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,
వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని

-మిగతా 2 లో







## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

- 19న మేడారం పనులకు సీఎం ప్రారంభోత్సవాలు
- 19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

హైదరాబాద్,
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు

-మిగతా 2 లో



## బెంగళూరులో దారుణ ఘటన

- కామంతో యువతిపై టీనేజర్ దాడి
- తిరస్కరించడంతో చంపేసి ఇంటికి నిప్పు
- దర్యాప్తులో బయటపడ్డ అసలు వ్యవహారం

బెంగళూరు
బెంగళూరులో దారుణ ఘటన వెలుగు చూసింది. పక్కింట్లో ఉన్న ఓ అమ్మాయిపై బలాత్కారానికి పాల్పడ్డ ఇంటర్ విద్యార్థి, ఆమె తిరస్కరించడంతో కత్తితో పొడిచి చంపాడు. అంతేగాకుండా ఇంటిని తగులబెట్టాడు. అంతా అగ్నిప్రమాదమని భావించినా, పోలీసుల దర్యాప్తులో అసలు నిజం బయటపడింది. చిరుప్రాయంలోనే ఆ యువకుడి ఆలోచనలు అదుపు తప్పాయి. పక్కింటి యువతి ఒంటరిగా ఉన్నవేళ కామంతో అఘాయిత్యానికి తెగించాడు. ఆమె ప్రతిఘటించడంతో చివరకు హత్య చేసి, ఆధారాలు చెరిపేసేందుకు ఇంటికే మంటపెట్టాడు. ఆమె అగ్ని ప్రమాదంలో మరణించినట్లుగా తొలుత భావించినప్పటికీ.. పోస్టుమార్టం నివేదిక, సాంకేతిక ఆధారాలతో యువకుడి పాత్ర బయటపడింది.బెంగళూరులో జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనం.. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన షర్మిల కుశాలప్ప (34) బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఇంజినీర్‌గా పని చేసేవారు. రామ్మూర్తినగర ఠాణా పరిధి సుబ్రహ్మణ్య లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌లో తన స్నేహితుడితో కలిసి ఉండేవారు. ఈనెల 3న షర్మిల ఒంటరిగా ఉన్నవేళ ఫ్లాట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగగా, ఆమె మరణించినట్లు ఫిర్యాదు అందింది.

-మిగతా 2 లో

## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు



- 25శాతం సుంకాల విధిస్తామని తాజాగా హెచ్చరిక
- ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖొమేనీ

వాషింగ్టన్,
ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. అమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు.

-మిగతా 2 లో

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

## ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం

- భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



న్యూఢిల్లీ :
ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం.

-మిగతా 2 లో

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

## పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా



- వాల్మీకి-అంబేద్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు
- కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్,
ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో

-మిగతా 2 లో



## చలితో ఢిల్లీ గజగజ..

- ఈ సీజన్‌లోనే అత్యంత కనిష్టానికి ఉష్ణోగ్రతలు..
- ఐఎండీ కీలక హెచ్చరికలు

న్యూఢిల్లీ
ఉత్తరభారతాన్ని చలిపులి వణికిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, హర్యానా సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ లో ఈ సీజన్‌లోనే అత్యంత కనిష్టానికి ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి.మంగళవారం ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈ శీతాకాలంలో ఇదే అతి కనిష్ట ఉష్ణోగ్రత కూడా.

-మిగతా 2 లో

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

- బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు...రాదు
- కెసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,
: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు.

-మిగతా 2 లో

# సందడిగా నారావారిపల్లె

- పలు అభివృద్ధి పనులకు చంద్రబాబు శ్రీకారం
- ఆటలు, రంగువల్లులతో అలరించిన పోటీలు
- గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం



తిరుపతి,
సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం నారావారిపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పలు ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా రంగంపేట - భీమవరం నుంచి లింగేశ్వరాలయానికి వెళ్లే తారురోడ్డును సీఎం ప్రారంభించారు. అలాగే చంద్రగిరి మండల ప్రజలకు సాగునీరు.. తిరుమల, తిరుపతికి తాగునీరు అందించేందుకు నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణ్ డ్యామ్‌కు కృష్ణా జలాలను తీసుకురావడానికి రూ.126 కోట్లతో మూలపల్లి చెరువు వద్ద శంకుస్థాపన చేశారు.స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించి 4.2 కోట్ల రూపాయలతో నిర్మించిన

-మిగతా 2 లో

## పది నిముషాల ఛాలెంజ్‌కు చెక్




మొదటి తరువాయి

. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చర్చించారు. కేంద్రం ఆదేశాల మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్ ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించినట్లు సమాచారం. ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఎలాట్ ఫామ్‌ల నుంచి ఈ డెలివరీ ప్రకటన తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం గిగ్ వర్కర్లకు ఊరట కలుగినట్టు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

మొదటి తరువాయి

హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## బెంగళూరులో దారుణ ఘటన

మొదటి తరువాయి

పోలీసులూ ఆ కోణంలోనే దర్యాప్తు చేపట్టారు. అయితే, ఇది సాధారణ మరణం కాదని ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. ఆమె శరీరానికి నిప్పు అంటుకోకముందే చేతిపై గాయాలయ్యాయని, ఆపై ఊపిరాడక చనిపోయినట్లు వైద్యులు తేల్చారు. దీంతో పోలీసులు అక్కడి సీసీ కెమెరాల ఫుటేజ్‌లు సేకరించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. షర్మిల, ఆమె మిత్రుడు ఉండే ఎ÷-లాట్ పక్కనే కొడగు జిల్లా విరాజ్‌పేటెకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి కర్నల్ కురై (18) తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3న షర్మిల స్నేహితుడు ఇంట్లో లేని సమయంలో కురై ఆమె ఉండే గదిలోకి కిటికీలోంచి దూరాడు. లైంగిక కోర్కె తీర్చాలని ఒత్తిడి తేవడంతో షర్మిల గట్టిగా అరుస్తూ తోసివేశారు. కోపం పట్టలేని ఆ యువకుడు.. వంటగదిలోని కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఆమె పరుపుపై పడిపోగా, మరోసారి కొట్టాడు. అరవొద్దంటూ నోటిని దిండుతో గట్టిగా మూయడంతో షర్మిల ఊపిరాడక చనిపోయారు.ఆపై సాక్ష్యాలను నాశనం చేసేందుకు రక్తపు మరకలున్న ఆమె దుస్తుల్ని తీసి, అదే గదిలో నిప్పంటించి కాల్చేశాడు. మంటలు వ్యాపించడంతో అక్కడి నుంచి పారిపోయేందుకు మళ్లీ కిటికీలోంచి దూకేశాడు. ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమె మరణించిందని, సహజ మరణంగా చూపేందుకు ఇలా చేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. షర్మిల సెల్‌ఫోన్‌లోని వివరాలు ఈ కేసు దర్యాప్తునకు ఉపకరించాయి. మృతురాలి స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

మొదటి తరువాయి

ఆమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

## చలితో ఢిల్లీ గజగజ..

మొదటి తరువాయి




దీంతో చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. తీవ్రమైన చలిగాలులు, దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఢిల్లీ నగరంలో వాయు కాలుష్యం కూడా తీవ్రంగానే ఉన్నది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. మంగళవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ లెవెల్స్ వెరీ పూర్ కేటగిరీ (337)గా నమోదయ్యాయి.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

మొదటి తరువాయి

న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శు నకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య



భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

మొదటి తరువాయి

పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

మొదటి తరువాయి

కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను



పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

మొదటి తరువాయి

ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, అమృత్ తదితర వివిధ కేంద్ర పథకాల ద్వారానే కరీంనగర్ అభివృద్ధి జరుగుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని అందుకే ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిక్కెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు ఆయన. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. గతంలో కేసీఆర్ తన ఇష్టానుసారంగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం కుటుంబ ఆస్తులు పంచినట్లే జిల్లాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా..? రైతులకు మేలు చేసే పథకం కాదా..? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా..? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా..? వద్దా..? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# సందడిగా నారావారిపల్లె

మొదటి తరువాయి

33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్లాంటేషన్, డ్రోన్‌ను ఉపయోగించి మందులు పిచికారీ చేయటాన్ని ప్రారంభించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నూతన భవనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, రుయా ఆసుపత్రులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కాగా.. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లికి విచ్చేశారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తదితర కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన వినోదాత్మక క్రీడలు, ముగ్గుల పోటీలు, రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలతో పాటు క్రీడా పోటీలను చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ఈ దంపతులు బహుమతులు అందజేశారు. నారావారిపల్లికి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు క్రీడల్లో పాల్గొన్నారు. ఒక్కో స్కూల్ పిల్లలతో వేరు వేరుగా చంద్రబాబు దంపతులు గ్రూప్ ఫొటో తీసుకున్నారు . అందరితో పాటు నారా, నందమూరి కుటుంబాలకు చెందిన పిల్లలు గ్రామీణ క్రీడల్లో పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి అందరితో పాటు బహుమతుల ప్రదానం చేశారు. చంద్రబాబు ఇంటి ముందర ఉన్న గ్రౌండ్లో పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేశారు.

# జాతీయ అవార్డు అందుకున్న గాలిపెల్లి కుమార్

**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా బొమ్మకల్ డివిజన్‌కు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గాలిపెల్లి కుమార్ రక్తదానంలో విశేష సేవలందించి జాతీయ అవార్డుతో సత్కరించబడ్డారు. 2025 సంవత్సరంలో నాలుగు సార్లు, మొత్తం 54వ సారి రక్తదానం చేయడమే కాకుండా, రక్తం అవసరం ఉన్నప్పుడు సకాలంలో స్పందించి రక్తాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ, కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ



సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ -- రానున్న రోజుల్లో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడతానని, యువతలో అవగాహన పెంచేందుకు బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, పరుశ వెంకటరమణ, గంప ప్రసాద్ తదితరులు పాల్గొని గాలిపెల్లి కుమార్‌ను అభినందించారు. రక్తదానంలో నిరంతర సేవలందిస్తున్న గాలిపెల్లి కుమార్‌కు ఈ అవార్డు మరింత ప్రేరణగా నిలిచింది.

# గ్రామంలో సూచిక బోర్డులు ఏర్పాటు



**పాలకుర్తి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామ శివారులో గ్రామం పేరుతో సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు గ్రామం పేరుతో బోర్డు లేకపోవడంతో ఇటీవల ఎన్నికైన వార్డు సభ్యులు సంకరి కుమార్ యాదవ్, గన్నేవరపు పద్మ సాయి కుమార్ స్వంత ఖర్చుతో బోర్డును తయారు చేసి నిర్మించారు. మంగళవారం గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఒడ్నాల జ్యోతి రాజు ఆవిష్కరించారు. స్వంత ఖర్చుతో గ్రామం పేరుతో సూచిక బోర్డు ఏర్పాటు చేసిన ఇద్దరు సభ్యులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిప్పని నరేందర్, సాదుల వెంకటేష్, సంతపూరి లింగమూర్తి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన సదస్సు



**పాలకుర్తి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: హెల్మెట్ లేకుండా బైకులు నడపడం అత్యంత ప్రమాదకరమని బసంతనగర్ ఎస్ఐ నూతి శ్రీధర్ అన్నారు. 37వ రహదారి వారోత్సవాల సందర్భంగా పాలకుర్తి గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మైనర్లకు బైకులు ఇవ్వడం తల్లిదండ్రులు శిక్షార్హులని హెచ్చరిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఇతర వాహనాలలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను రోడ్డున పడేస్తాయని వివరించారు. యువత డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, గ్రామాలలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగతనాలు పెరుగుతున్నందున ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల, విలేజ్ పోలీస్ ఆఫీసర్ నరేందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు ఐదు రోజుల సెలవులు

**పెద్దపల్లి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భోగి, సంక్రాంతి, కనుమ పండుగలతో పాటు శని, ఆదివారాలు కలిపి పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వరుసగా ఐదు రోజుల సెలవులు ప్రకటించారు. ఈ కారణంగా జనవరి 14 నుండి 18 వరకు పత్తి కొనుగోలు, క్రయవిక్రయాలు నిలిపివేయబడతాయి. రైతులు గమనించవలసిన విషయం ఏమిటంటే, మార్కెట్ యార్డ్ తిరిగి జనవరి 19 సోమవారం రోజున పునఃప్రారంభమవుతుంది ప్రవీణ్ రెడ్డి
ఉన్నత శ్రేణి కార్యదర్శి .

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి జాతీయ “సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో” అవకాశం



**కరీంనగర్ ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభను చాటిన మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్. అర్చన రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించి జాతీయ, సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైంది. కామారెడ్డిలో జరిగిన పోటీల్లో ఆమె రీ క్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్ థీమ్‌పై మల్టీ టాస్కింగ్ మాథ్స్ మోడల్ ప్రాజెక్టును ప్రదర్శించి రాష్ట్రస్థాయి విజేతగా నిలిచింది. ఈనెల 18న జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌తో పాటు త్వరలో జాతీయ సైన్స్ ఫెయిర్‌లో కూడా పాల్గొననుంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అర్చనను అభినందించారు. సకురా సైన్స్ కార్యక్రమంలో భాగంగా ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని గుర్రాల శివాంజలి జపాన్ పర్యటనకు ఎంపికైంది. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న ఆమె రాత పరీక్ష, స్క్రీన్ టెస్ట్ ద్వారా ఎంపిక కాగా రాష్ట్రం నుండి నలుగురిలో ఒకరుగా నిలవడం విశేషం. మే 24 నుండి 30 వరకు జపాన్ పర్యటించి పరిశ్రమలు, పరిశోధన సంస్థలను సందర్శించనుంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే శివాంజలిని అభినందించారు. ఇద్దరు విద్యార్థినులు తమ ప్రతిభతో రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చారని అధికారులు ప్రశంసించారు.

# ఈ నెల 26న ఢిల్లీలో గణతంత్ర వేడుకలకు పెద్దపల్లి ఒగ్గు కళాకారుల ప్రదర్శన



**పెద్దపల్లి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఈ నెల 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో తెలంగాణ రాష్ట్రం నుండి 30 మంది ఒగ్గు కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన ఒగ్గుకథ కళాకారుడు బొప్పనపల్లి శివయ్య ఈ బృందంలో భాగమయ్యారు. ఢిల్లీ చేరుకున్న కళాకారులు 25 వరకు రిహార్సల్స్ చేసి, 26న కర్తవ్యపథ్ వేదికపై ప్రదర్శన ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఒగ్గు విన్యాసం తొలిసారి ఢిల్లీ పరేడ్‌లో ఆకట్టుకోనుంది. జనగాం జిల్లా మాణిక్యపురం గ్రామానికి చెందిన డాక్టర్ ఉస్తద్ బిస్మిల్లా ఖాన్, యువ పురస్కార్ గ్రహీత ఒగ్గు రవి నేతృత్వంలో ఆరుగురు జిల్లాల నుండి ఉత్తమ కళాకారులను ఎంపిక చేశారు. ఈ అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నానని శివయ్య ఆనందం వ్యక్తం చేశారు. తనకు వెన్నంటే నిలిచి మార్గనిర్దేశం చేసిన గురువులు డాక్టర్ ఒగ్గు రవి, సాయిల్ల మల్లేశం, కుంట సదయ్య, బొప్పనపల్లి ఐలయ్యతో పాటు గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట మున్సిపాలిటీ మధురానగర్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి కాలనీలో వెల్ఫేర్ సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్, దర్గా కమిటీ చైర్మన్ మొహమ్మద్ రఫీ, వెంకట్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మున్సిపల్ కమిషనర్ మురళి, కౌన్సిలర్ అప్ప శివ, ఆకుల వెంకటేష్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమాజానికి ఆదర్శంగా నిలిచిన మున్సిపల్ కమిషనర్ దంపతులు



**కరీంనగర్ ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతున్న నేపథ్యంలో, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ అధికారి ప్రఫుల్ దేశాయ్ తన సతీమణిని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మాత శిశు కేంద్రంలో చేర్పించడం విశేషంగా నిలిచింది. అనుభవజ్ఞులైన గైనకాలజిస్టులు, వైద్య నిపుణులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో డెలివరీ విజయవంతమై, ఆమె పండంటి పాపకు జన్మనిచ్చారు. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆసుపత్రి సూపరిండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీనా, వైద్యాధికారులు కమిషనర్ దంపతులను అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరగడం ద్వారా ఉన్నతాధికారులు కూడా ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచే సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.

# సిరిసిల్ల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**- బండి సంజయ్**



**సిరిసిల్ల, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిరిసిల్ల పట్టణంలో బీజేపీ జెండా ఆవిష్కరణతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు ఇప్పటికే ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఒక డీఏ ఇవ్వడం పరిస్థితి తప్పించుకోవడానికే తప్ప ఉద్యోగులపై ప్రేమతో కాదని అన్నారు. ఇది రాష్ట్ర ఆర్థిక మాంద్యాన్ని స్పష్టంగా చూపుతోందని వ్యాఖ్యానించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని, మహిళలకు రూ. 2500, వృద్ధులకు పెన్షన్, నిరుద్యోగులకు భృతి, ఇళ్లు ఏవీ ఇవ్వలేదని ప్రశ్నించారు. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్రం 14, 15వ ఆర్థిక సంఘం కింద రూ. 30 కోట్లు, అమ్రుత్ పథకం కింద రూ. 104 కోట్లు ఇచ్చినా వాటిని సక్రమంగా వినియోగించలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో లేకపోవడంతో వారికి ఓటు వేయడం వృథ అవుతుందని అన్నారు. ఈసారి హైదరాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లతో పాటు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బండి సంజయ్ ప్రసంగంతో సిరిసిల్లలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ప్రారంభమైంది.

## సమృద్ధిగా యూరియా నిలువలు

**- కలెక్టర్ ప్రమీల సత్పతి**



**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రైతులందరికీ అవసరమైన యూరియా అందించడం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి తెలిపారు. గత పదిహేను రోజుల్లో జిల్లాలోని వివిధ సొసైటీలకు 8124 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయగా, ప్రస్తుతం 2292 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని చెప్పారు. అవసరాన్ని బట్టి మరిన్ని నిల్వలు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచుతామని, కాబట్టి ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అవసరమైనంత మేరకే కొనుగోలు చేయాలని సూచించారు.

## దళితుల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ బలోపేతం




**మానకొండూర్ ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రవ్యాప్తంగా దళితుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని హరిత హోటల్ ప్లాజాలో జరిగిన ఎస్సీ సెల్ నూతన రాష్ట్ర అధ్యక్షుని పదవీ బాధ్యతల స్వీకార సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాల పర్యటనలు చేపట్టి ఎస్సీల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీలు మరింత లబ్ధి పొందేలా చూస్తానని, హక్కులకు భంగం కలగకుండా కాపాడతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు ఎస్సీ విభాగం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు లభించేలా చూస్తానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, జేబీ రాజు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, సీనియర్ వైస్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పత్తి కుమార్, దెబ్బేట రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్, ఆరెపల్లి రాజేందర్, తిప్పర్తి శ్రీధర్, జలపల్లి నరేందర్, దుర్గం భాస్కర్‌తో పాటు 33 జిల్లాల దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకొండలో వీరభద్రస్వామి దర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**భీమదేవరపల్లి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తకొండ వెళ్తూ మార్గమధ్యలో హుస్నాబాద్‌లోని మల్లె ఎక్స్ రోడ్ వద్ద కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. యూనిటీ కప్ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్న యువకుల కోరిక మేరకు పిచ్ వద్దకు వెళ్లి బ్యాటింగ్ చేస్తూ రెండు బంతులను బౌండరీకి పంపారు. ఆటగాళ్లతో మాట్లాడుతూ ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఆటను ఆస్వాదించాలని సూచించారు. తరువాత భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండలో వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ ముగ్గుల పోటీలు, సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. కోరమీసాల వీరభద్రస్వామి కోరికలు తీర్చే దేవుడు అని, సమాజంలో చెడు ఆలోచనలు ఉన్నవారిలో మార్పు తీసుకొస్తారని పేర్కొన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ, వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ సంకల్పానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కరీంనగర్ అభివృద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యం

**- గంగుల కమలాకర్**




**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నగర నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులు జరిగాయని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బీఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అప్పటి వరకు కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ రెండేళ్లలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జిలుగా హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉంటారని తెలిపారు. ప్రతి డివిజన్‌కు ప్రత్యేక బాధ్యతలు కేటాయించి ముందుకు సాగుతున్నామని చెప్పారు. కొంతమంది పార్టీని వదిలి వెళ్లినా ఎలాంటి నష్టం లేదని, సర్వేలు కూడా బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని అన్నారు. రాబోయే 15 ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ అధికారంలో ఉంటుందని గంగుల కమలాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 19న కేటీఆర్ కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వెలిచాల రాజేందర్ రావుకు ఘన స్వాగతం




**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మంగళవారం నగరానికి చేరుకోగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా స్వాగతం పలికారు. అలుగునూర్ చౌరస్తా నుంచి గీతా భవన్ చౌరస్తా వరకు సాగిన భారీ ర్యాలీ పండుగ వాతావరణాన్ని తలపించింది. మహిళలు మంగళహారతులు, బోనాలు, డప్పు చప్పుళ్లు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. పూలవర్షం, టపాసుల మోత, నినాదాలతో నగరం మార్మోగిపోయింది. డిసిసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుచిత్తుగా ఓడించి నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించానని, నగరాన్ని అన్ని రంగాల్లో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ డిసిసి అధ్యక్షుడు అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, అల్ఫోన్స్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కరీంనగర్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వెలిచాల రాజేందర్ రావుకు లభించిన ఈ స్వాగతం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంకేతంగా నిలిచింది.

## నాలుగు నెలలుగా జీతాలు లేవని ఆవేదనతో ఎన్‌హెచ్ఎం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ధర్నాకు పిలుపు



**పెద్దపల్లి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొన్నదని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ కనీస ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఉద్యోగులు వాపోయారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, చెల్లింపులు జరగని పక్షంలో జనవరి 22న హైదరాబాద్ కోఠిలోని ఎన్‌హెచ్ఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, ప్రదీప్, మహేందర్, నరేష్, అనిల్, ప్రభాకర్ వైభవ్, అఖిల, సునీత, సుష్మ, సరళ తదితరులు పాల్గొన్నారు. ఆరోగ్య శాఖకు వెన్నెముకలాంటివారమని, అయినా నిర్లక్ష్యం చేయడం బాధాకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి జీతాలను విడుదల చేయాలి, లేకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తాం అని ఉద్యోగులు స్పష్టం చేశారు.

## పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




**పెద్దపల్లి జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
:అరైవ్ అలైవ్ -- 2026 రాష్ట్రవ్యాప్త రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ గజ్జి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారి తీస్తుందని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి కారణమవుతుందని తెలిపారు. ఆర్‌టీఓ పెద్దపల్లి మాట్లాడుతూ, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, వాహనాల ఫిట్‌నెస్‌ను క్రమం తప్పకుండా పాటించడం ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. అధికారులు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గరిగంటి కరుణాకర్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం నేరుగా కరుణాకర్ ఇంటికి వెళ్లి స్వంతంగా రూ. 3 లక్షలు, ప్రభుత్వం తరఫున రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను పెద్దన్నలా కాపాడుకుంటానని, వారి సమస్యలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. కరుణాకర్ కుటుంబానికి అండగా నిలిచిన మేడిపల్లి సత్యం చర్యకు చొప్పదండి నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

# రాయికల్ మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరవేయడమే బిజెపి లక్ష్యం - భోగ శ్రావణి

**జగిత్యాల, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరవేయడమే బిజెపి లక్ష్యమని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక కన్వర్షన్ పాలిటిక్స్ అసలు రూపం బయటపడుతుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ఏ పార్టీ అభ్యర్థులకు బీ--ఫామ్ ఇవ్వబోతున్నారు, ఎవరి తరఫున ప్రచారం చేయబోతున్నారు అనే విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ప్రజల నాయకుడు కాకుండా పెట్టుబడిదారుల నాయకుడిగా మారారని విమర్శించారు. యావరు రోడ్డుల సమస్యను నిర్లక్ష్యం చేయడంపై ప్రశ్నలు లేవనెత్తారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదాలో జరిగిన అవకతవకలపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం



దొంగనే వెళ్లి దొంగ అని అరవడంలా ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఓటర్ ముసాయిదా, వార్డుల విభజన, రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిగా శాస్త్రీయంగా, రాజకీయాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొంతమంది నాయకులు అర్ధరాత్రి మున్సిపల్ కార్యాలయంలో మార్పులు చేస్తున్నారని సమాచారం అందిందని, జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను బలపరుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి, జగిత్యాలలో కాషాయ జెండా ఎగరవేయడానికి పార్టీ శ్రేణులు సమష్టిగా పని చేస్తాయని భోగ శ్రావణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి, జగిత్యాల పట్టణ ఆముదరాజు, సిరికొండ రాజన్న, ముద్దం రాము, మ్యాన మహేష్, పవన్ సింగ్, మేడిపల్లి పుష్ప రెడ్డి, చందా రాధా కిషన్, దూరిశెట్టి మమత, గడ్డల లక్ష్మి, సింగం పద్మ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, చైన్నడి మధురిమతో పాటు పట్టణ పదాధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎలిగేడు యువ నాయకుడికి ఘన సన్మానం



**ఎలిగేడు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎలిగేడు మండల విశ్వబ్రాహ్మణ సంఘం యూత్ అధ్యక్షుడు మడుపు నరేందర్ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాలుగో వార్డు సభ్యునిగా ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని మంగళవారం గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం ద్వారా సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను పరిష్కరించడంలో వార్డు సభ్యులు వంతు పోషించాలని ఆయన సూచించారు. సన్మానం చేసినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి కి నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని నరేందర్ విజయాన్ని అభినందించారు.

# మహిమగల దేవుడు మల్లికార్జునుడు.

-కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం.
-పంచవటి క్షేత్రంగా పేరుగాంచిన లాలపల్లి.
-నేటి నుండి నాలుగు రోజులపాటు లాలపల్లి లో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు








**ఎలిగేడు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మండలంలోని లాలపల్లి గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మల్లికార్జున స్వామి ఆలయంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆయన కమిటీ చైర్మన్ కొప్పెర రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం దిష్టికుంభం, సుంకు బియ్యం, గురువారం లగ్న పట్నం, శుక్రవారం నాగవెల్లి పట్నం, అగ్నిగుండ ప్రవేశం ,మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు. మూడు రోజులపాటు ఎంతో వైభవంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు ప్రతి ఇంటి నుండి బోనాల తో మొక్కులు చెల్లించేందుకు గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుందన్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం రోజు స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు వస్తుంటారని ఆయన పేర్కొన్నారు. పంచవటి క్షేత్రంగా పేరుగాంచిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# స్వచ్ఛ మంగళవారం తో గ్రామాలన్ని శుభ్రం పరిశుభ్రం





**ఎలిగేడు, జనవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

స్వచ్ఛ మంగళవారం తో గ్రామాలన్ని శుభ్రం, పరిశుభ్రంగా మారుతున్నాయని ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ అన్నారు. స్వచ్ఛ మంగళవారం కార్యక్రమం పాల్గొని ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎలిగేడు మండల కేంద్రం లోని బోయవాడ కాలనీలో ప్రతి గృహాలను పరిశీలించారు. తడి చెత్త ,పొడి చెత్తను వేరువేరుగా వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరు సహకరించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో, గ్రామ కార్యదర్శి అంజలి , వార్డు సభ్యులు ,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు , వివో ఏలు మహిళలు సంఘాలు ,పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరాయి గుట్ట తండా బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**ఫరూక్ నగర్ , జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల పరంపర కొనసాగుతోంది. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామం నుండి గిరాయి గుట్ట తండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి దాదాపు 3.5 కోట్ల రూపాయల నిధులతో మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. గిరిజన సంక్షేమ శాఖ నుండి మంజూరైన ఈ నిధులతో రోడ్డు నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరాయి గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క బాలరాజ్ గౌడ్, ఉపసర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. చల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఈరోజు రోడ్డు శంకుస్థాపన చేయడం అభినందనీయమని అన్నారు. పట్టణాలకు సమానంగా తండాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ట్రైబల్ వెల్ఫేర్ స్కీం కింద నిధులు మంజూరు చేయించడం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాల గురించి ఆలోచించాలి, తర్వాత గ్రామాభివృద్ధి కోసం నాయకులందరూ కృషి చేయాలని ఆయన



సూచించారు. కంసాన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గిరాయి గుట్ట తండా రోడ్డు మంజూరు చేయించలేకపోయిన అనేక మంది నాయకుల తర్వాత ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని పనిని ప్రారంభించడం ఆయన చేతల మనిషి అని మరోసారి నిరూపించిందని అన్నారు. మారుమూల తండాలలో కూడా అభివృద్ధి పనులు చేపడుతున్న ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, వార్డు సభ్యులు, ఉపసర్పంచులకు అభినందనలు తెలిపారు. మనందరి ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రోడ్డు శంకుస్థాపన చేయడం తన అదృష్టమని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం కాంట్రాక్టర్లకు సహకరించాలని, బిల్లుల విషయంలో జాప్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని, తర్వాత మాత్రం అభివృద్ధి పై దృష్టి పెట్టాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడా కాంట్రాక్టర్లకు ఇబ్బంది కలగకుండా సహకరిస్తున్నందువల్ల అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని, షాద్ నగర్ మున్సిపాలిటీలో ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించామని తెలిపారు. గిరాయి గుట్ట తండా బీటీ రోడ్డు నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# గ్రామ అభివృద్ధిలో సర్పంచులు వార్డు సభ్యుల పాత్ర కీలకం.

--టిఆర్టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ.



**ఎలిగేడు, జనవరి 13( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అసోసియేట్ అధ్యక్షుడు మందల లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచును ఉపసర్పంచ్ మరియు వార్డ్ సభ్యులను 2009 -10 పదవ తరగతి మిత్రుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఎలిగేడు మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ సర్పంచ్ కప్పల ప్రవీణ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మధుకర్, కార్తీక్, నరేందర్, కవిత, రమేష్, సంధ్య, శ్రీలత, 10వ తరగతి మిత్రబృందం హరీష్, మల్లేష్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి వెంటనే ప్రకటించి అమలు చేయాలి

**- ముత్యాల రవీందర్**

**హైదరాబాద్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రెండేళ్ల కింద ప్రకటించాల్సిన కరువు భత్యాన్ని ఆరునెలల కింద ప్రకటించి సంక్రాంతి సందర్భంగా జీవో ఇవ్వడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తెలిపారు.అయితే గత ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని, తమ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో పిఆర్‌సి ప్రకటిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఎన్నికలు ముగిసి రెండేళ్లు దాటినా ఇప్పటికీ ప్రకటించకపోవడం ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోందని ఆయన అన్నారు. అందుకే పిఆర్‌సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఐదు డీఏలు బకాయిగా ఉన్నప్పటికీ పండుగ పూట ఒకే ఒక్క డీఏ ప్రకటించడం అన్యాయమని, మిగతా డీఏలు అన్ని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల పెండింగ్ జీతాలు, జీపీఎఫ్ బకాయిలు, జీవిత బీమా క్లెయిమ్లు, ఆర్జిత సెలవుల సొమ్ము, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల పదవీ విరమణ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు.అన్ని రకాల ఆర్థిక బిల్లుల చెల్లింపులో అక్రమాలకు తావీయకుండా క్రమపద్ధతిలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు



**దేవరకొండ జనవరి 13. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం దేవరకొండ మండలం ,మైనంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ఎంపీడీఓ పార్వతి,ఎంపీఓ సాగర్ నాయక్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. ఈసమావేశంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి ,ఉప సర్పంచ్ లాలునాయక్ ,వార్డు సభ్యులు సంతోష వెంకట్, లక్ష్మీ ప్రశాంత్ ,సునీత బద్దు నాయక్ ,నాయకులు కొర్ర శ్రీకాంత్ నాయక్ ,యువజన కాంగ్రెస్ నేత కొర్ర గణేష్, గ్రామస్థులు నవీన్.మల్లేష్. కిరణ్.శ్రీను.భాస్కర్. రామయ్య.మహిళలు పార్వతమ్మ.వెంకటమ్మా. ధనమ్మ. కలమ్మ. జ్యోతి. ధనలక్ష్మి.తదితరులు ఉన్నారు.

# అభిలాష్ నాయక్ చాలేంజ్ ట్రోఫీ లో గుడిపల్లి జట్టు ప్రథమ విజేతలు



**దేవరకొండ జనవరి 13. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ తనయుడు,అభిలాష్ నాయక్ ఛాలెంజ్ ట్రోఫీ కబడ్డీ నియోజకవర్గస్థాయి పోటీల్లో గుడిపల్లి మండలానికి ఘన విజయం సాధించింది. అభిలాష్ ఛాలెంజ్ ట్రోఫీ కబడ్డీ నియోజకవర్గస్థాయి పోటీల్లో గుడిపల్లి మండలం జట్టు అత్యుత్తమ ప్రదర్శనతో మొదటి బహుమతి సాధించి విజేతగా నిలిచింది. గుడిపల్లి మండలంలోని ఆణిముత్యాల్లాంటి యువ క్రీడాకారులు అందరూ కలిసికట్టుగా ఆడి జట్టు స్ఫూర్తితో పోరాడి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ విజయంతో గుడిపల్లి మండల ప్రజలు కబడ్డీ జట్టును హర్షాతిరేకాలతో గౌరవిస్తూ, అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బాలునాయక్ విజేత జట్టును ప్రత్యేకంగా అభినందిస్తూ, క్రీడాకారుల కృషి, పట్టుదల ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గుడిపల్లి మండలం మరోసారి క్రీడల్లో తన సత్తాను చాటుతూ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించింది.

# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం


**-ఎమ్మెల్యే బాలు నాయక్ .**



**దేవరకొండ జనవరి 13. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ పైపు లైన్ నిర్మాణంలో వ్యవసాయ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే బాలు నాయక్ నష్టపరిహారం చెక్కులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధి ప్రభుత్వ బాధ్యత అని, భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో ప్రభుత్వం కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ పడతామని హామీ ఇచ్చారు. ఏకేబిఆర్ ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు నిర్వాసితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు.ఈ నష్టపరిహారం అక్కంపల్లి గ్రామానికి చెందిన 41 మంది రైతులు 4.13 గుంటలకు గాను 52,39,593/- రూపాయల విలువ గల చెక్కును స్వయంగా పంపిణీ చేయడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 6691 ఎకరాలకు సాగునీరు అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఇరిగేషన్ శాఖ డిఈ నాగయ్య,ఏఈ శిల్పా, నాయకులు తేరా సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,హరి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా జర్నలిస్ట్ -రచయిత గంగవరం రామకృష్ణారెడ్డికి గణసన్మానం

-రత్నగిరి ఫౌండేషన్ హాల్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం
-నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణారెడ్డి
-రచించిన పుస్తకాన్ని మంత్రికి అందజేత
-"కవులు--రచయితలు సమాజానికి దిశానిర్దేశకులు" -- మంత్రి జూపల్లి



**వనపర్తి జనవరి 13( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా జర్నలిస్ట్, రచయిత గంగవరం రామకృష్ణారెడ్డికి ఘనంగా గణసన్మానం జరిగింది. మంగళవారం కొల్లాపూర్‌లోని మంత్రి స్వగృహం సమీపంలో ఉన్న రత్నగిరి ఫౌండేషన్ హాల్‌లో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరం రామకృష్ణారెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావుకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల తాను రచించిన పుస్తకాన్ని మంత్రికి అందజేయగా, మంత్రి ఆనందంగా స్వీకరించి అభినందనలు తెలిపారు. పుస్తక కవర్ పేజీ ఆకర్షణీయంగా ఉందని ప్రశంసించిన మంత్రి, ఈ పుస్తకాన్ని తప్పకుండా పూర్తిగా చదువుతాను. కవులు, కళాకారులు, రచయితలు సమాజాన్ని మేల్కొల్పే శక్తి కలిగినవారు. వారిని గౌరవించి సత్కరించడం మాలాంటి ప్రజాప్రతినిధుల బాధ్యత. ప్రజాసేవలో సాహిత్యకారులు పోషిస్తున్న పాత్ర ఎంతో అభినందనీయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తిరుపతయ్య, గోపాల్, జూపల్లి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ చేత కేంద్రమంత్రికి ఘన సన్మానం



**మహేశ్వరం, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెండ్యాల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం రాజకీయ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది. ఈ సందర్భంగా పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ ఘనంగా స్వాగతం పలికి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, జిల్లా అధ్యక్షులను శాలువాతో సన్మానం చేశారు.కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, దేశ్య నాయక్, రవి నాయక్, భాస్కర్, సురేష్, మోహన్ తో పాటు గ్రామంలోని బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సన్మాన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# యంత్రలక్ష్మీ పథకం లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ



**మంథని, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాంత్రీకరణలో భాగంగా యంత్రలక్ష్మీ పథకం లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆలోచనతో సంక్రాంతి పండుగ సందర్భంగా మంథని సబ్ డివిజన్ రైతులకు రూ.58.38 లక్షల వ్యయంతో 703 యూనిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శివకిరణ్ గార్డెన్స్‌లో లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, సహాయ సంచాలకురాలు అన్జనీ మిశ్రా, మంథని, కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్లు కుడుదుల వెంకన్న, వైనాల రాజు, టిజిఇఆర్సి సలహా కమిటీ సభ్యుడు శశిభూషణ్ కాచే, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ బియ్యం పంపిణీపై కర్రెడ్ల నరేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**మహేశ్వరం, జనవరి13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి రాష్ట్రంలో రేషన్ షాపుల నిర్వహణపై తీవ్రంగా స్పందించారు. మంగళవారం రోజు నీలగిరి ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, రేషన్ షాపులలో అందిస్తున్న బియ్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం సరికాదని పేర్కొన్నారు.ఆయన వివరించిన ప్రకారం, రేషన్ షాపులలో ప్రజలకు అందుతున్న బియ్యంలో 5 కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వానిది కాగా, రాష్ట్ర వాటా కేవలం 1 కిలో మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేషన్ బ్యాగులపై కేవలం ముఖ్యమంత్రి, ఉత్తంకుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు మాత్రమే ముద్రించడం సరైనది కాదని హెచ్చరించారు. రేషన్ షాపులలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో తప్పనిసరిగా ఉండాలని డిమాండ్ చేశారు.అదనంగా, రైతులను మభ్యపెట్టి రైతుబంధు పథకాన్ని ఎగనామం పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# నిరుపేద కుటుంబాన్ని పరామర్శించిన మచ్చేందర్

**నారాయణఖేడ్, జనవరి13(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పెద్దశంకరంపేట్ మండల కేంద్రానికి చెందిన మంగలి వెంకటేశం అనారోగ్యంతో మరణించిన సంగతి తెలుసుకున్న +వీ= ఫౌండేషన్ చైర్మన్, దీ=ూ నాయకులు గుజ్జం మచ్చేందర్ మంగళవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబాన్ని పోషించే ఇంటిపెద్ద మరణించడం దారుణమని,ఆ బాధ వర్ణాతీతం అన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయం అందజేశారు.ఆయనతో పాటు సత్యపాల్ రెడ్డి,కిష్టారెడ్డి,అంబర్యా నాయక్,శ్రీనివాస్,యాదగిరి,సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆమనగల్లు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఇతర కులాలు గౌరవం ఇచ్చే విధంగా మనం చేసే పనిలో ఉండాలని పాలమూరు రెడ్డి సేవా సమితి ఆమనగల్లు అధ్యక్షులు చెన్నారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కమిటీ సభ్యులతో కలిసి 2026 క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇతర కులాలు గౌరవించే విధంగా పాలమూరు రెడ్డి సేవా సమితి సభ్యులు పనులు చేసుకుంటూ పోవాలని, అందరికీ అండగా ఉంటూ, ఇబ్బందులు ఎదురైనప్పుడు అండగా ఉంటూ ఆదుకోవాలని, రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న నిరుపేద విద్యార్థులను విద్య, వైద్యం లో ఆర్థికంగా ఆదుకోవాలని చెన్నారెడ్డి సూచించారు. కార్యక్రమంలో కర్నాటి కొండల్ రెడ్డి,రూపం వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, భగవాన్ రెడ్డి, జంగారెడ్డి,రఘుపతి రెడ్డి, లోహిత్ రెడ్డి, నర్సిరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు ను ఎత్తేయాలి

-జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**ఆమనగల్లు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** డంపింగ్ యార్డు ని వెంటనే ఎత్తేయాలని కోరుతూ మంగళవారం ఆమనగల్లు పట్టణ పుర పాలక కమిషనర్ శంకర్ నాయక్ కు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి వినతి పత్రం అందజేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 13వ వార్డు కమల నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు నివసించే ప్రాంతానికి అతి సమీపంలో మున్సిపల్ అధికారులు అక్రమంగా చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ఈ డంపింగ్ యార్డు కారణంగా దుర్వాసన వ్యాపించడం, ఈగలు,దోమలు విపరీతంగా పెరగడం, పరిసర ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ వాతావరణం పూర్తిగా కలుషితమై, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. మున్సిపల్ కమిషనర్ శంకర్ డంపింగ్ యార్డు ని తక్షణమే పరిశీలించి, 13వ వార్డు కమల నగర్ కాలనీలో ఉన్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలి. భవిష్యత్తులో నివాస ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆచారి కోరారు. కార్యక్రమంలో హరిప్రసాద్,నరసింహ, మల్లయ్య, శ్రీకాంత్ సింగ్, విజయ్ కృష్ణ, శ్రీను, చెక్కల లక్ష్మణ్, తోట మల్లేష్, రవి రాథోడ్,భాస్కర్,చెక్కల సాయి,రాజశేఖర్, దుడ్డు కృష్ణ,ముక్తాల వెంకటయ్య, వడ్డె రాజు, సత్యం సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా మాసం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**మనోహరాబాద్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి కుచారం గ్రామ రైతు వేదికలో "అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పంచుకున్నారు. కుచారం ఎక్స్ రోడ్ ప్రమాదాలకు గురయ్యే ప్రాంతమని, ఈ సమస్యను ఇప్పటికే మెదక్ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా సమావేశాల్లో ప్రస్తావించిన విషయాన్ని ప్రజలకు తెలియజేశారు.ప్రజలు ప్రమాదాల నివారణ కోసం వీలైనంత త్వరగా మిడియన్‌ను మూసివేయాలని, ఇండస్ట్రియల్ రోడ్డుకు సర్వీస్ రోడ్డును విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# రిజర్వేషన్ ఏమవుతుందో ?

## -ఆశావహుల్లో ఆందోళన




**ఆమనగల్లు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** పురపాలికల్లో ఓటరు తుది జాబితా వెల్లడవడంతో అందరి దృష్టి రిజర్వేషన్ల వైపు మళ్ళింది. ప్రధాన పార్టీలోని ఆశవాహులతో పాటు, స్వతంత్రులుగా పోటీ చేయాలనుకున్నవారు ఈ విషయమై ఆందోళన చెందుతున్నారు. తమ వార్డులో ఏ రిజర్వేషన్ ఖరారు అవుతుందోననే కంగారు పడుతున్నారు. మంగళవారం నుంచి అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా తమకు అనుకూనమైన ప్రాంతం విషయమై తర్జనభర్జన పడుతున్నారు. ఇప్పటివరకు లోలోపల ప్రచారం చేసుకుంటున్న వారు రిజర్వేషన్ అనుకూలించకుంటే పరిస్థితి ఏంటని ఆందోళనలో ఉన్నారు.

**పార్టీల దృష్టి సారింపు**

పురపోరు సందడి ఇప్పటికే పట్టణాలలో కనిపిస్తోంది. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీ ఆర్ఎస్,బిజెపిలు ఈ ఎన్నికలను సవాలుగా స్వీకరిస్తున్నాయి. గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని ఇప్పటికే నేతలు ప్రకటిస్తున్నారు. గట్టి అభ్యర్థి అని భావించిన చోట ఇంకా రిజర్వేషన్లు ఖరారు కాకముందే వీరే అభ్యర్థని శ్రేణులకు చెబుతున్నారు. దీంతో పాటు అన్ రిజర్వ్ డ్ వస్తే ఫలానా అభ్యర్థి అని, బీసీ వస్తే వీరని, ఎస్సీ రిజర్వేషన్ అయితే మరొకరని ముందే పార్టీలో పోటీ దారులేవరో నిర్ణయించుకుంటున్నారు. తరువాత తిరుగుబాటు ఇబ్బంది ఉండవద్దనే ఉద్దేశంతో ముందుగానే సర్దుబాటు ధోరణిలో వెళ్లాలని ఆశావహులకు సూచిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలవాలని డీసీసీ అధ్యక్షులకు ఆదేశాలు ఇచ్చింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధిష్టానం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేసింది. బిజెపి రాష్ట్ర నాయకులు కూడా ఎక్కువ స్థానాలు గెలిచేలా వ్యూహాలు పన్నుతుండడంతో షెడ్యూల్ కు ముందే రసవత్తరమైన పోరు కనిపిస్తోంది.

# రైతుల శ్రేయస్సే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ కింద మంజూరైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రైతుల సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటును స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రైతులను ఆర్థికంగా మోసం చేసిందని, సబ్సిడీ కింద అన్యాయం జరిగిందని విమర్శించారు. కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే కాలంలో రైతులకు రుణమాఫీ చేసి, సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నామని తెలిపారు. రైతును రాజుగా చూడాలని, రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రైతులు, రైతు కూలీలను ఆదుకోవడమే కాకుండా, రైతులు ఎక్కువగా ఉపయోగించే పరికరాలను అధికారులు సబ్సిడీ కింద అందించాలని ఆదేశించారు. వ్యవసాయం ఒక పండుగ లాంటిదని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సుజాత, పద్మజ, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్ ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అమ్రాబాద్ మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే వంశీకృష్ణ పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్‌ను పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రంగాపూర్ గందో ఉత్సవం, ఉమామహేశ్వరం ప్రభ కార్యక్రమం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు శరవేగంగా జరగాలని సూచించారు. అమ్రాబాద్ మేజర్ గ్రామపంచాయతీకి రూ.2.30 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి అవకతవకలు సహించబోమని, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. త్వరలోనే అమ్రాబాద్ రూపురేఖలు మారుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగుర్ల కోటయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ లింగం గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల రాజగోపాల్, కుంద మల్లికార్జున్, ముఖ్బుల్ సురేష్, తిరుమలయ్య, రాజారాం గౌడ్, ఇస్మాయిల్, ఆనంద్, నల్లమల్ల గాయకుడు కన్నం సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా చేయాలి

-భాజాపా నేత ఆచారి



**ఆమనగల్లు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని భాజపా నేత జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని భాజపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆమనగల్లులో ఆర్డీవో, ఎస్ టిఓ,ఆర్టీవో కార్యాలయాలు ఏర్పాటు చేస్తే, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేయబోమని ఆచారి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకొని ప్రకటిస్తే మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను నిలబెట్టబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని,ప్రత్యేక చొరవ తీసుకొని కల్వకుర్తి భవిష్యత్తును మార్చాలని ఆచారి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్,గోరటి నరసింహ, చెక్కల లక్ష్మణ్, మల్లయ్య, శ్రీకాంత్ సింగ్, సాయి, భాస్కర్,ప్రశాంత్, టిల్లు,తదితరులు పాల్గొన్నారు.


# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఎలిగేడు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు కళ్యాణ లక్ష్మి--షాది ముభారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21,02,436 విలువైన చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి--షాది ముభారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఈ పథకం ద్వారా సహాయం అందేలా అధికారులను కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఎలిగేడు తహసీల్దార్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు రైతు ఆవేదన

-=- నష్టపరిహారం కోసం అర్ధనగ్న నిరసన




**హుస్నాబాద్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన రైతు నందారపు సంపత్ గౌరవెల్లి ప్రాజెక్టు పనులలో భాగంగా 2016లో భూమి కోల్పోయినా ఇప్పటివరకు నష్టపరిహారం అందకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన ఆర్డీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన చేపట్టారు. ఎకరా 10 గుంటల భూమి తన తండ్రి పేరుతో ఉన్నదని రెవెన్యూ అధికారులు సర్వే చేసి ధృవీకరించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి పరిహారం ఇవ్వలేదని వాపోయారు.గతంలో ఈ నిర్లక్ష్యంపై ఆత్మహత్యకు కూడా పాల్పడ్డానని, అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ పలుమార్లు రెవెన్యూ అధికారులకు చెప్పినా స్పందన లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే పేద కుటుంబమైన నాకు దిక్కెవరూ లేరు, ఆత్మహత్యే శరణ్యం" అని సంపత్ ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సంపత్ పూర్తి ఆధారాలు రెవెన్యూ అధికారుల వద్ద ఉన్నాయని, వాటిని పరిశీలించి తక్షణమే నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ లిస్ట్ మార్పులపై గంగుల కమలాకర్ ఆవేదన



**కరీంనగర్ , జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఓటర్ లిస్ట్‌లో జరిగిన అక్రమ మార్పులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలసి వినతిపత్రం సమర్పించిన ఆయన, రాత్రికి రాత్రే ఓటర్ లిస్ట్ మార్చడం బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు దక్కకుండా చేయాలనే కుట్రలో భాగమని ఆరోపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన ఇంటి ఓటర్ లిస్ట్‌ను తాము నివసిస్తున్న డివిజన్ కాకుండా వేరే డివిజన్‌కు మార్చడం వెనుక ఎవరి హస్తముందో తేల్చాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యేకు ఇలా జరిగితే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ లిస్ట్ తయారీ సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఎవరు ఉన్నారు, కలెక్టర్ లేదా మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు లేకుండా మార్పులు ఎలా జరిగాయో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల కమిషన్‌కు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు జరగడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ఉద్దేశంతోనే తప్పుల తడకగా ఓటర్ లిస్ట్ రూపొందించారని గంగుల ఆరోపించారు. బాధ్యులను వెంటనే గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేసి, సరియైన ఓటర్ లిస్ట్‌ను ప్రకటించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.రేపటి వరకు చర్యలు తీసుకోకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం అని గంగుల కమలాకర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ 24వ డివిజన్ రిజర్వేషన్‌పై వినతి

**రామగుండం, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో రిజర్వేషన్ కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ స్థానికులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇంటింటి సర్వే జరగకపోవడంతో ఎన్టీపీసీ ప్రాంతంలో వందలాది కొత్త ఓటర్లు జాబితాలో చేరలేదని, బదిలీ అయిన ఉద్యోగుల కుటుంబాలను తొలగించకపోవడంతో ఓటరు జాబితా వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదని వారు వాపోయారు.తప్పుల తడకగా ఉన్న జాబితా ఆధారంగా రిజర్వేషన్ కేటాయించడం అన్యాయమని పేర్కొన్నారు. 2014లో ఒక డివిజన్‌ను 47, 48గా విభజించి రెండింటినీ జనరల్‌కు కేటాయించగా, 2020లో మళ్లీ కలిపి 24వ డివిజన్‌గా మార్చి జనరల్‌కే కేటాయించారని గుర్తుచేశారు. ఒకే డివిజన్‌ను పునరావృతంగా రిజర్వేషన్ లేని మహిళలకు కేటాయించడం చట్టవిరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు.ఈ అంశంపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సమీక్ష జరపాలని ప్రజలు కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు.




# సీఐటీయూ మండల కన్వీనర్‌గా గంగిపల్లి కుమార్ నియామకం

**చొప్పదండి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: చొప్పదండి మండల సీఐటీయూ అనుబంధ యూనియన్ల జనరల్ బాడీ సమావేశం హమాలి సంఘం కార్యాలయంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన మారంపల్లి నాగభూషణం, ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, కోశాధికారి జి. రాజేశం పాల్గొన్నారు.జిల్లా కమిటీ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. మండల పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, గ్రామీణ నేపథ్య కార్మిక సంఘాల ఏర్పాటు కోసం మండల కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల పని ప్రదేశాల్లో సీఐటీయూ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా ప్రజల హక్కులను కాలరాయుతూ, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించిందని విమర్శించారు. లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, భీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడులు వంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా సీఐటీయూ దశలవారీగా ఆందోళనలు చేస్తున్నదని, 19న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో గంగిపల్లి కుమార్ మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కృష్ణా హరి, బంటు సాయి కుమార్, రాజు, మావురం శ్రీనివాస్, ఆంజనేయులు, శేఖర్, అశోక్, రాజిరెడ్డి, సత్తయ్యలను ఎన్నుకున్నారు. సీఐటీయూ నాయకులు లక్ష్మయ్య, కనకయ్య, మల్లేశం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేదలకు విద్యుత్ భారాన్ని తగ్గించడానికే గృహజ్యోతి పథకం

-ఆరుట్లలో 1700 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా లబ్ది
-ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



**మంచాల జనవరి 13( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పేదలకు విద్యుత్ భారాన్ని తగ్గించడానికే ప్రభుత్వం గృహజ్యోతి పథకం తీసుకొచ్చిందని గృహజ్యోతి పథకం ద్వారా లక్షలాది నిరుపేదల ఇంట్లో వెలుగులు నిండుతున్నాయని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ వారు పేదప్రజలకు అందజేస్తున్న సున్నా బిల్లు ప్రొసిడింగులను లబ్దిదారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి సామాన్యులపై ఆర్థిక భారం తగ్గించిందని వాడే ఆరుట్ల గ్రామంలో 1700 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నాయని అన్నారు . ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ , చెరుకు నర్సింహా , కంబాలపల్లి బుగ్గరాములు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మేగవత్ లక్ష్మానాయక్ , దాసరమోని రమేష్ , వెదిరే రమణారెడ్డి , మార సురేష్ , అంతటి రాజుగౌడ్, కావలి రమేష్ , మానిపాటి వెంకటేష్ , ఎన్నిదుల సురేష్ , సుంకరి ప్రవీణ్ గౌడ్ , మద్దెల బాలరాజు , నూకం బాలరాజు , మంద దనేందర్ రెడ్డి , నూకం మల్లేష్ , ఆర్ల శ్రీకాంత్ , మార పర్వతాలు , ఆడెపు మధు , దండ వెంకన్న ,మరియు విద్యుత్ శాఖ అధికారులు వెంకటేష్ గృహజ్యోతి లబ్దిదారులు ప్రజాగలం భూపాల్ తదితరులు ఉన్నారు.

# ఇబ్రహీంపట్నం లో కైట్స్ (పతంగులు) పంపిణీ



**ఇబ్రహింపట్నం జనవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా బృందావన్, ఇందిరా రెడ్డి నగర్ కాలని ల లో చిన్న పిల్లల కు కైట్స్ (పతంగులు) చారక్ పింపీణీ చేసిన జెర్కోని రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చిన్న పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించకుండా, సాధారణ దారంతోనే భద్రంగా పతంగులు ఎగరవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి పతంగులు ఎగరవేయాలని, చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుందాం అని ఆయన కోరారు.


# గృహ జ్యోతి లబ్ధిదారులకులేఖల పంపిణీ



**అమ్రాబాద్ ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక లేఖలు పంపించారు. ఈ లేఖలను అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కలిసి అందజేశారు. వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాయి.లేఖల్లో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం, కుటుంబ అవసరాలకు వినియోగించుకోవచ్చు అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, గృహ జ్యోతి వినియోగదారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రజా ప్రతినిధి బాధ్యత

- వొడితల ప్రణవ్



**హుజురాబాద్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రజా ప్రతినిధి బాధ్యత అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో కొత్తగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు, పాలకవర్గంతో కలిసి ఆయన ప్రారంభించారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికిన అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న పాలకవర్గాన్ని అభినందిస్తున్నానని, ఇదే వేగాన్ని రానున్న రోజుల్లో కొనసాగించాలని కోరారు. పని చేసే వారిని ప్రోత్సహిస్తానని, ప్రజలకు సౌకర్యం కల్పించడం తమ కర్తవ్యమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రణవ్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు గెలుచుకుందని, బీఆర్ఎస్, బీజేపీ ఏకమై కూడా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయాయని అన్నారు. ఇదే వేగంతో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందని, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని సూచించారు.

# గ్రూపు రాజకీయాలు వద్దు..
# బీఆర్ఎస్ పార్టీ ముద్దు



**ఆమనగల్లు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** కల్వకుర్తి నియోజకవర్గంలో బీ ఆర్ఎస్ పార్టీ చేస్తున్న గ్రూపు రాజకీయ వల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని మంగళవారం విలేకరుల సమావేశంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ఖండించడం జరిగింది. కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు గుమ్మకొండ రాజు మాట్లాడుతూ...స్థానిక మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మరియు ఆమనగల్లు మున్సిపాలిటీ సమన్వయ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసుకొని, కార్యక్రమానికి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి సమాచారం ఇవ్వకుండా ఏర్పాటు చేసిందన్నారు. బీ ఆర్ఎస్ పార్టీ కి జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ లో తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం చేయబోతుందన్నారు. కాబట్టి మాజీ ఎమ్మెల్యే కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ జైపాల్ యాదవ్ ఇకనైనా ఆమనగల్ మున్సిపాలిటీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ గెలవాలంటే ఉప్పల్ వెంకటేష్ కి ఆమనగల్లు మున్సిపాలిటీ ఎలక్షన్ ఇంచార్జిగా నియమిస్తే ఆమనగల్లు లో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. కాబట్టి మీరు అందరూ సమన్వయంతో రాబోయే ఎన్నికల లో కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపల్ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని గుమ్మకొండ రాజు తెలిపారు. ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప్పల వెంకటేష్ కు సమాచారం ఇవ్వకుండా, గ్రూపు రాజకీయాల వల్ల పార్టీ నష్టపోయే అవకాశం ఉంది. ఈ యొక్క విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరు సమన్వయంతో ఉండి, ఎలక్షన్లో గెలుపొందాలని అన్నారు. ఈ విధంగా ముందుకు వెళ్లాలని ఆమనగల్లు మున్సిపాలిటీ బీ ఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేసి వెంకటేష్ ను ఎలక్షన్ ఇన్చార్జిగా ప్రకటించి, పార్టీ ని గెలిపించుకోవాలని బిఆర్ఎస్ నాయకులు అంతా పార్టీకి వెన్నుదండగా ఉండి, గెలుపు దిశగా పనిచేస్తారు. కాబట్టి సమన్వయ లోపాలు లేకుండా పార్టీ ముందుకెళ్లాలని మా అందరి ముఖ్య ఉద్దేశమ ని కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు గుమ్మకొండ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్, ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ ఆమనగల్లు వరికుప్పల గణేష్, కిషోర్ నాయక్, జంతుక కిరణ్, కర్రే సుదర్శన్, లక్ష్మణ్, వస్పుల ఇమ్మానుయేలు, విమలమ్మ, లలితమ్మ, అమృత, మంగమ్మ, శివ, ముజీద్, హాలీం, అఫ్రోజ్, హైమద్, బాల వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల పాటింపుతోనే ప్రాణ రక్షణ

**-నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ**
**-తట్టి అన్నారంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన**



**ఇబ్రహీంపట్నం, జనవరి 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్** ట్రాఫిక్ నిబంధనల పాటింపుతోనే ప్రమాదాలు అదుపులో ఉంటాయని, ప్రాణరక్షణ జరుగుతుందని నాగోల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ అన్నారు. మంగళవారం నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానీ ఆధ్వర్యంలో తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో అరైవ్ అలైవ్ ' సురక్షిత ప్రయాణం -- క్షేమంగా చేరుకోండి అనే అంశంపై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మక్బూల్ జానీ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మద్యం సేవించడం, అతివేగం, నిర్లక్ష్యం వంటి అలవాట్లు ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రతపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా గుర్తించాలని కోరారు. అనంతరం తట్టి అన్నారం మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నడుస్తున్నప్పుడు లేదా వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం ప్రాణాంతకమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. జీబ్రా క్రాసింగ్‌లు, సిగ్నల్స్ పాటించాలి, రోడ్డు దాటే ముందు ఎడమ--కుడి వైపులా చూసి జాగ్రత్తగా వెళ్లాలని తెలిపారు. రద్దీ ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే రోడ్లను గుర్తించి మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా, బాధితులను తక్షణమే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. సమయానికి అందే సహాయం అనేక ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఉస్మాన్, మల్లేష్, పరశురామ్, గోవర్ధన్, భిక్షపతి, సందీప్, అజీమ్, ఖాతిజ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్- అలైమ రోడ్డు భద్రతా
# అవగాహన కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ గోవర్ధన్ రెడ్డి...



సీఐ ఎస్సైలతో ఆటో యూనియన్ సభ్యులు...

**ఉప్పల్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉప్పల్ ఆర్టీసీ డిపో గ్యారెజ్ కార్యాలయంలో మంగళవారం మేడిపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో “అర్రివ్ ఏ లైమ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. మేడిపల్లి సీఐ ఆర్. గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆటో యూనియన్ సభ్యులు, ~ఇజ డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆఫీసర్ జగన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రేమతో పిల్లలకు అధిక సీసీ వాహనాలు కొనివ్వడం వల్ల వారు ప్రమాదాలకు గురవుతున్నారని, ఒకే ఒక్క పిల్లలతో ఉన్న కుటుంబాలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే తల్లిదండ్రుల పరిస్థితి దయనీయమవుతుందని హెచ్చరించారు. మేడిపల్లి ఎంఆర్వో తల్లిదండ్రులు సాధ్యమైనంత వరకు పిల్లలకు వాహనాలు కొనివ్వకూడదని, అవి ప్రమాదాలకు కారణమవుతున్నాయని సూచించారు. సీఐ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ “ అరైవ్- అలైమ అంటే క్షేమంగా ఇంటికి చేరుకోవాలని అర్థమని, మద్యం మత్తులో వాహనాలు నడపడం అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటుందని ఉదాహరణలతో వివరించారు. స్వయం కృషి ఆటో యూనియన్ అధ్యక్షుడు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ 8 మంది దివ్యాంగులు కలిసి ఆటో యూనియన్ ఏర్పాటు చేసి, పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత సేవలు అందిస్తున్నామని తెలిపారు. డ్రైవర్లు మద్యం సేవిస్తే మూడు నెలలపాటు ఆటోస్టాండ్‌లో అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. చిన్నతనంలో పోలియో కారణంగా దివ్యాంగుడైనప్పటికీ, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోతే మరెందరో దివ్యాంగులుగా మారవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ ఆఫీసర్ జగన్, ఎస్ఐ కిష్టయ్య, బి బ్లాక్ ఇంచార్జి కొత్త కిషోర్ గౌడ్, పిర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రావి, ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ తుక్కోజీ అమరేందర్, మల్లికార్జున ఆటో యూనియన్ అధ్యక్షుడు చిర్ర కుమార్, చందర్, మహంకాళి, నర్సింహా, మల్లేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



సభను ఉదేశించి మాట్లాడుతున్న చిప్పల శ్రీధర్...

# ఘనంగా మహిళా దివ్యాంగుల ముగ్గుల పోటీలు



**హైదరాబాద్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో, డాక్టర్ శ్రీదేవి సహకారంతో ముసారంబాగ్ విఐపి ఫిజియో థెరపీ సెంటర్ వద్ద మంగళవారం మహిళా దివ్యాంగుల ముగ్గుల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు, అలాగే విజేతలకు సోషల్ జస్టిస్ ట్రస్ట్ మరియు యస్ యన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ శ్రీదేవి బహుమతులు అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించి, సమాజంలో దివ్యాంగుల సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చారు. ఈ పోటీలు మహిళా దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, సామాజిక సమానత్వానికి దోహదపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో టీవీహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, కార్యదర్శి మెరుగు శివక్రిష్ణ, మహిళా నాయకులు కళాజ్యోతి, యశోద, ఉమారాణి, గోద, నాయకులు చంద్రప్ప, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబురాల్లో బండా జగన్ కు అవార్డు



**హైదరాబాద్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సంక్రాంతి సంబురాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వివిధ సేవారంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రముఖుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగాల సంఘం అధ్యక్షులు బండా జగన్ అవార్డు అందుకున్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం బండా జగన్ మాట్లాడుతూ, “వల్లూరి ఫౌండేషన్ వారు నా సేవలను గుర్తించి అవార్డు ఇవ్వడం నాకు ఎంతో ఆనందం కలిగించింది. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేయాలని సంకల్పించుకున్నాను” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేత వల్లూరి శ్రీనివాస్, సముద్రాల, వేణుగోపాలచారి, రామకృష్ణ గౌడ్, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విపిఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం



**వెల్దండ, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న విపిఎల్ క్రికెట్ పోటీలను సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల కలిగే లాభాలను ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణా తరగతుల ద్వారా విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా దేశ గౌరవ ప్రతిష్టను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్య వైశ్య మహాసభల అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను, వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్, మారేపల్లి శ్రీను, ముదికొండ రమేష్, సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఎండీ రషీద్, కృష్ణ ముదిరాజ్, క్యాసరపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, రేవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నూతన క్రాంతి కావాలి.




ఇంటి ముంగిట వెలిసే ముగ్గులు
గడపకు కట్టే పచ్చని తోరణాలు
సంక్రాంతి తెచ్చిన సరికొత్త కళ

హరిదాసుల కీర్తనలు
గంగిరెద్దుల ఆటల కోలాటం
పచ్చని నేల పండిన భాగ్యం
రైతుల గుండెల్లో నిండిన
సంతోషం

రంగుల గాలిపటాలు నింగిన
ఎగిరే పిల్లల కేరింతలతో సందడి
పెరిగే పిండివంటలు వాసన
చుట్టాల పలకరింపు మమతల
మాటల మాధుర్యాల హేళ

భోగి మంటలు కనుమ నాటి
పశువుల సంక్రాంతి వచ్చే
సాంప్రదాయాల సంక్రాంతి వచ్చే
మకర సంక్రాంతి వచ్చే
మమతల మూటలు తెచ్చే

సంక్రాంతి మన జీవితంలో
నూతన క్రాంతి తేవాలి
సంక్రాంతి సామాజిక సమరసత
ఐక్యతకు సంకేతమై విభేదాలు
మరచి అందరం ఒకటే అనే
భావన కలగాలి

సంకల్ప శక్తితో ఆశయాల
సాధనకై శక్తి యుక్తులను
సంతరించుకొని స్వయం
స్వమృద్ధి స్వావలంబణతో
సుస్థిరాభివృద్ధేఅబశ్రీశ్రీ ధ్యేయంగా
అప్రమత్తతే ఆయుధంగా
అవినీతి అక్రమాల కట్టడికై
కదులుదాం
వికసిత్ భారత్ లక్ష్యసాధనకై
భారత్ ను విశ్వగురువు
స్థాయికి చేర్చుద్దాం

నేరమయ రాజకీయాలను
అడ్డుకొని కల్మశాలు లేని
హింసా రహిత కుటుంబ
వ్యవస్థ పునర్జీవనానికి
వాతావరణాన్ని సృష్టిద్ధాం
నవ సమాజ నిర్మాణానికై
సాగుదాం మహిళా యువత
సాధికారితకై పాటుపడుదాం

పర్యావరణ స్పృహను పెంచే
పండుగ ప్రకృతిని పూజించే
పండుగ పర్యావరణ రక్షణతో
కల్తీ కాలుష్యాన్ని కట్టడికై
కదులుదాం పచ్చదనం
పరిశుభ్రతే మంత్రంగా జీవిద్ధాం
జీవావరణాన్ని రక్షిద్దాం

దాతృత్వానికి సహాయానికి
సంకేతం సంక్రాంతి
వృతుల వారికి దానధర్మాలు
సంపన్నులు తమ సంపదలో
కొంత పేదలకు పంచి
సామాజిక సమానత్వానికి
పునాది వేసే పండుగ

మానవీయతఅబశ్రీశ్రీను చాటుదాం
ఆర్ధతఅబశ్రీశ్రీ ఆత్మీయత అనుబంధాలు
అవగాహన అనురాగాలు
అభివృద్ధికర ఆలోచనలు
మనబాట కావాలి

మమత మానవీయత
సంతోషం మన తోడై
సంతృప్తి మన నీడ కావాలి

ఆనందం ఆరోగ్యం మన
హద్దు కావాలి
ఉల్లాసమే ఉనికిగ
హుషారే భూషణంగ
ఉత్సాహమే శ్వాసగ
ఉరుకుల పరుగులఅబశ్రీశ్రీ
జీవితం వద్దు
ప్రశాంతత ప్రగతియే ముద్దు

జైజవాన్ అనేది నినాదానికె
పరిమితం కాకుండాప్రగతి
శీల విధానాలతో రైతును
ఆదుకోవాలి
రైతును రాజును చేయాలి
వ్యవసాయ ఉత్పత్తులను
ప్రోత్సహించాలి రైతుల
జీవితాల్లో వెలుగులు నింపాలి

మూగజీవుల సంరక్షణ
సంస్కృతిని కాపాడడం
డిజిటల్ యుగంలో టీవీ
స్మార్ట్ ఫోన్లకు దూరంగా
ప్రకృతికి దగ్గరగా జీవిద్ధాం

జానపద కళలు సంస్కృతి
పిండి వంటలు గొప్పతనాన్ని
ప్రపంచానికి చాటుదాం
భావితరాలకు పండుగల
వారసత్వాన్ని అందిద్ధాం

కృతజ్ఞత కరుణను
పంచుకోవడంతో పాటు
సామాజిక విలువలు
పాటించినపుడే నిజమైన
పండుగ

సహనం సంఘీభావం
సౌభ్రాతృత్వమే మన
హద్దు కావాలి
భారతీయ సంస్కృతి రక్షణే
ధ్యేయంగా ముందుకు
సాగుదాం


**నేదునూరి కనకయ్య**
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకనమిక్ ఫోరమ్
ఫ్రీలాన్స్ రచయిత
కరీంనగర్
9440245771



# నిత్యపద్య యజ్ఞం - ఒక కవి నిరంతర సాధన

సాహిత్యం కొందరికి హాబీ. పద్యం మరికొందరికి అభిరుచి. కానీ అరుదుగా, కొందరికి మాత్రం పద్యమే శ్వాసగా మారుతుంది. అలాంటి శ్వాసతో సాగుతున్న నిరంతర సాహితీ సాధనకే "నిత్యపద్య యజ్ఞం" అనే పేరు. డిసెంబరు 3, 2021న "ప్రతిదినమున నాదు పద్యమొకటి" అనే సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్రయాణం, వాట్సాప్ స్టేటస్ అనే ఆధునిక వేదిక ద్వారా సంప్రదాయ తెలుగు పద్యాన్ని ప్రజల దైనందిన జీవితానికి దగ్గర చేసింది. ప్రతిరోజూ ఉదయం ఒక పద్యం --- ఆలోచనకు ఆహారంగా --- పాఠకుల ముందుకు రావడం ఈ యజ్ఞానికి ప్రత్యేకత. ఇది కేవలం రచన కాదు; క్రమశిక్షణతో కూడిన తపస్సు. ఈ నిత్యపద్య ప్రవంతి 2022లో ఆటవెలది ఛందస్సులో వెలువడిన "విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ" మకుటంతో కూడిన విజయలక్ష్మీ శతకం రూపంలో సాహిత్యముద్ర పొందింది. ఛందస్సుపై పట్టు, భావవ్యక్తీకరణలో నియంత్రణ, పద్యంలో పరిపక్వత ఈ శతకంలో స్పష్టంగా కనిపిస్తాయి.

ఆటవెలది, తేటగీతి, కందం, సీసము వంటి


విజయప్రసాద్ నలుమాసు

విభిన్న ఛందస్సులతో పాటు, దత్తపది, వర్ణన, న్యస్తాక్షరి, సమస్యాపూరణం, చిత్రభావన వంటి అవధాన ప్రక్రియలలోనూ కవి తన సృజనాత్మక ప్రతిభను చాటుకున్నారు. ఈ పద్యాలు కేవలం శబ్దాల సమాహారం కాదు; సామాజిక సమస్యలు, లోకపు పోకడలు, జీవన సూక్తులు, విలువల సందేశాలను ప్రతిబింబించే కవి చూపు. నేటి కాలంలో పద్యానికి పాఠకులు తగ్గుతున్న వేళ, పద్యాన్ని పరిరక్షిస్తూ కొత్త తరానికి దాని ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ యజ్ఞం లక్ష్యం. ఈ నిరంతర సాధనకు గుర్తింపుగా విజయప్రసాద్ నలుమాసు మూడు సార్లు ప్రభుత్వ సాహితీ పురస్కారాలు అందుకున్నారు. 2017లో ప్రపంచ తెలుగు సభలలో ప్రభుత్వ పురస్కారం, రవీంద్రభారతి, హైదరాబాద్‌లో సత్కారం, స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు, తెలంగాణా దశాబ్ది వేడుకలలో ప్రభుత్వ పురస్కారాలు ఆయన సాహితీ ప్రయాణానికి ముద్ర. కవిగా మాత్రమే కాదు, గురువుగా కూడా ఆయన సేవ విశేషం. బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, కరీంనగర్‌లో తెలుగుబోధకులుగా పనిచేస్తూ విద్యార్థుల్లో భాషాప్రేమను నాటుతున్నారు. సంక్రాంతి పర్వదినాన 1500వ పద్యాన్ని చేరుకోవడం ఒక సంఖ్య కాదు; అది అంకితభావానికి, నిరంతర సాధనకు సాక్ష్యం. ఆయనే కరీంనగర్ పట్టణానికి చెందిన నలుమాసు విజయప్రసాద్. నిత్యపద్య యజ్ఞం ఒక కవి ప్రయాణంగా ప్రారంభమైనా, నేడు అది తెలుగు పద్యానికి కొనసాగింపునిచ్చే ఒక నిశ్శబ్ద సాహితీ ఉద్యమంగా నిలుస్తోంది.

# ఎద్దులబండ లాగుడు పోటీలు ప్రారంభం





**తాడూరు, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సంక్రాంతి పండుగ సందర్భంగా తాడూరు మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సంబరాల్లో భాగంగా ఎద్దుల బండలాగుడు పోటీలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని, రైతుల శ్రమ ఫలించిన ఆనందాన్ని ప్రతిబింబించేది ఈ సంబరాలని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలు, సంప్రదాయ కార్యక్రమాలు మన సంస్కృతికి ప్రతీకలని, వీటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ రంగాభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తూ రైతులను ఆదుకుంటోందని ఎమ్మెల్యే వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు రైతుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, సర్పంచ్ సంధ మల్లయ్య, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, రైతులు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# లకుడారం గ్రామంలో సంక్రాంతి ఉత్సవాలు




**కొండపాక, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భోగి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లకుడారం గ్రామంలో సర్పంచ్ శిల్పా నర్సింలు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ, మహిళలను ఒకేచోట చేర్చి వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని, గ్రామీణ సాంప్రదాయాలను నిలబెట్టడంలో ఇవి కీలకమని అన్నారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేయబడ్డాయి. మొదటి బహుమతి ఎలా నవజ రూ. 4000, రెండవ బహుమతి పిట్ల మానస రూ. 2000, మూడవ బహుమతి కంకణాల స్ఫూర్తి రూ. 1000 రూపాయలు అందుకున్నారు. అదనంగా సర్పంచ్ శిల్పా నర్సింలు 26 మందికి మినీ బహుమతులు అందజేశారు. పోటీ తత్వం ద్వారా నైపుణ్యత పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం కార్యనిర్వాహక అధ్యక్షులు దేవి రవీందర్, ఆర్ఐ సత్యనారాయణ, విపిఓ సునీత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు గట్టు చంద్రం, దేవి నర్సింలు, రాచకొండ లావణ్య, బిక్షపతి, తోడేటి ప్రమీల, శ్రీను, చిరబోయిన సాయిలు, వంకనీ రాజు, కళా కరుణాకర్, పల్లిపాటి యాదమ్మ, కిషన్, అన్నమైన నర్సింలు, వంకని పోచయ్య, కంకణాల బిక్షపతి, ఎండి నవాబ్, ఎండి మైనుద్దీన్, లస్కరీ రమేష్, దేవి భూపాల్, పునేందర్, కొత్త బాలకృష్ణ, వెంకట్ చారి, ఎల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


## లాల్ సింగ్ తండాలో పసికందు అమ్మకం కలకలం

**ఫరూక్‌నగర్, జనవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని లాల్ సింగ్ తండాలో రెండు నెలల పసికందు అమ్మివేత ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో కలకలం రేగింది. పట్టణ సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, లాల్ సింగ్ తండాకు చెందిన రేణుక వినోద్ నవంబర్ 2025లో శిశువుకు జన్మనిచ్చింది. అయితే జనవరి 1, 2026 నుండి ఆ పసికందు కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన అంగన్‌వాడి టీచర్ చింటూ షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఐసిడిఎస్ అధికారులు, ఆపరేషన్ స్మైల్ టీం, షాద్‌నగర్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో ఇన్వాల్ నర్వ గ్రామానికి చెందిన గోవింద్ అనే వ్యక్తి ద్వారా పసికందును మరొకరికి అమ్మివేసినట్లు గుర్తించారు. పసికందు తల్లిదండ్రులతో పాటు మధ్యవర్తిత్వం వహించిన గోవింద్‌పై చైల్డ్ ట్రాకింగ్ సెక్షన్ మరియు 143 బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో మరికొందరి పాత్ర కూడా ఉన్న అవకాశం ఉందని, పూర్తి వివరాలు త్వరలో వెలుగులోకి వస్తాయని తెలిపారు.

# అంకె గౌడ జ్ఞాన ప్రతిష్టాన – పుస్తక మానే






మీరు గ్రంథలయ పాఠకులా, అయితే ఒక్క చోటనే ఇరవై లక్షల పుస్తకాలు (రెండు మిలియన్లు) చూడాలనుకుంటున్నారా? అందులో ప్రపంచ పుస్తక సమాహారం, ఒక సామాన్య వ్యక్తిగా తన గురువు చెప్పిన మాట 'ఒక మంచి పనిచేయి' అని అంకెగౌడ కు చెప్తే, పుస్తకాలపై ప్రేమతో ఇంటినే మహా గ్రంథలయంగా మార్చిన అంకె గౌడ "అంకె గౌడ జ్ఞాన ప్రతిష్టానం మరియు బుక్ హౌసు కర్ణాటక రాష్ట్ర హరాలహల్లి మాండ్యా జిల్లా పాండవపురం మైసూర్ పట్టణ సమీపాన, కర్ణాటక లో నెలకొల్పారు. ఇప్పుడు ఈ గ్రంధాలయం దేశంలోనే ఒక అతి పెద్ద ప్రైవేట్ గ్రంధాలయం. ఈ గ్రంధాలయాన్ని ఎవరైనా పరిశోధకులు, విద్యార్థులు, విద్యావేత్తలు, సాహితీవేత్తలు ఉచితంగా వినియోగించుకోవచ్చు. అంకెగౌడ సామాన్య రైతు కుటుంబంలో పుట్టారు. తండ్రి పేరు మర్రి గౌడ, తల్లి నింగమ్మ. స్వగ్రామంలో పెద్దగా పూర్వపు ఆస్తి పాస్తులు లేవు. వీరి కుమారుడే అంకె గౌడ. తనకి పుస్తక పరిమళాలు ఇష్టం, చదవటం మరీ ఇష్టం. పాఠశాల రోజుల్లో ఏ పుస్తకం కొనాలన్నా తన దగ్గర డబ్బులు ఉండేవి కావు. అంకె గౌడ తన మిత్రుల సహాయంతో చదువు పూర్తి చేశారు. తనలాగే పుస్తకాలు కొనలేని వారు ఎందరో ఈ సమాజంలో ఉన్నారు. కనుక వారి కోసం తానే పుస్తకాలు సేకరించాలని అనుకున్నారు. మాండ్య జిల్లా చుట్టుపక్కల చెరుకును ఎక్కువగా పండించేవారు రైతులు. దాంతో చక్కెర తయారీ పరిశ్రమలు వచ్చాయి అప్పట్లో పరిసర పల్లెటూర్లలో చిరు ఉద్యోగం దొరికితే చాలు అదే పరమాన్నం. ఆ నౌకరీతోనే పెళ్లిళ్లు కూడా అయ్యేవి. అందుకే అంకె గౌడ తల్లిదండ్రులు కూడా ఏదో ఒక ఉద్యోగంలోకి వెళ్ళమంటూ ఒత్తిడి చేస్తుండేవారు. పుస్తకాలు దొరకడం అంత సులభం కాదు కానీ బాల్యం నుండి అతను వాటిపై ఆకర్షితుడయ్యాడు. చిన్నచిన్న ఆనందాలను త్యాగం చేయాల్సిన పరిస్థితి. చిన్నప్పటినుండి అతను అందుబాటులో ఉన్నంతలో పుస్తకాలు కొనేవారు. తాను చదివిన గ్రామీణ ప్రాంతంలో 50 నుండి 100 పుస్తకాలు మాత్రమే ఉండేవి. ఈ జీవితకాల లక్ష్యంలో అతని భార్య విజయలక్ష్మి, కుమారుడు సాగర్ అతని దృఢమైన మద్దతుదారులు గా నిలిచారు.

**బాల్యం, విద్యాభ్యాసం:**

అంకె గౌడ పండవాపుర గ్రామంలో హైస్కూల్, ఇంటర్మీడియట్ విద్య విజయ హైస్కూల్, డిగ్రీ మైసూర్లోని మహారాజా కాలేజీలోను, మైసూర్ యూనివర్సిటీలో ఎం.ఏ సాహిత్యం రెగ్యులర్గా చదువు కున్నాడు. హైస్కూలులో చేరినప్పటినుండి తనకు చదవటం పట్ల ఇష్టం ఎక్కువయింది. కానీ ఉపాధ్యాయులు తనకు ఇంటికి పుస్తకాలు ఇచ్చేవారు కాదు. తాను అప్పుడు అక్కడే కూర్చొని చదవాల్సి వచ్చేది. గౌడ పరిస్థితి వేరు కాస్త ముభావి. ఒకరకంగా అంతర్ముఖుడు. అలాంటి నెమ్మదితనానికి పుస్తక పఠనం తోడైంది. ఎప్పుడు ఏదో ఒక పుస్తకం పట్టుకొని ఊర్లో కనిపించేవాడు. డిగ్రీ పూర్తయ్యాక కన్నడలో ఎం.ఏ. లిటరేచర్ చదువుకున్నారు. ఆయనకు చిన్నప్పటి నుంచి సాహిత్యం అంటే మక్కువ. అందుకే అందులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సులువుగా పూర్తి చేశాడు. ఒకవైపు చదువుతూనే పుస్తకాలను విరివిగా కొనుగోలు చేసేవాడు. అప్పటికే సగం ఇల్లు పుస్తకాలతో నిండిపోయింది.

ప్రపంచంలోనే అన్ని విషయ జ్ఞానాలను ఒకే పైకప్పు కిందకు తీసుకు రావాలనే ఆలోచన కలిగింది. మన గ్రామీణ పిల్లలకు ఐఏఎస్., ఐపీఎస్ తోపాటు అన్ని పోటీ పరీక్షల విద్యార్థులకు, పరిశోధకులకు కావలసిన పుస్తక సౌకర్యాల్ని కల్పించాలని ఆలోచన వచ్చింది. ప్రారంభంలో రామకృష్ణ ఆశ్రమం వారి చిన్న పుస్తకాలు సేకరించడం ప్రారంభించి, గురువు కనరాం మాటలు తనలో మరిన్ని పుస్తకాలు సేకరించాలని ప్రేరేపించాయి. 22 సంవత్సరాల వయసులో ప్రారంభమైన అల వాటు, నేటికీ ప్రస్తుతం 76 సంవత్సరాలు వచ్చినా కొనసాగుతోంది. ప్రతినెల తనకు వచ్చే జీతంలో 80% పుస్తకాలు కొనడానికి ఖర్చు చేసేవారు. పుస్తక సేకరణకు డబ్బు లేనప్పుడు ఆవును కట్టి ఒక పాల దుకాణంలో పాలు పితికితే వచ్చే డబ్బుతో పుస్తకాలు కొనడం ప్రారంభించి తన జీవిత శైలిని సరళీకృతం చేసుకున్నాడు. దీని కోసం వినియోగించిన డబ్బు కూడా తనకు అప్పుగా మారింది. గత యాభై సంవత్సరాలుగా పుస్తకాలను సేకరిస్తూనే వున్నారు. ప్రతిరోజూ 200 మంది పాఠకులు ఈ గ్రంధాలయాన్ని వినియోగించుకుంటున్నారు.

**అంకెగౌడ మాటలలో...**

**ఉద్యోగ ప్రస్తానం:**

తర్వాత నేను ఎలసి ఏజెంటుగా సంపాదించి దానిని ఒక దానికి వచ్చిన లక్ష రూపాయల కమిషన్ డబ్బు తో పుస్తకాలు కొనడం ప్రారంభించాను. దాదాపు 35 అఖిల భారత సాహిత్య సమావేశాలలో పాల్గొన్నాను. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా 20 సంవత్సరాల వయసులో బస్ కండక్టర్గా ఒక సంవత్సరం పది నెలలు పని చేశాను. చదువుకోవాలనే ఆసక్తితో ఉద్యోగం వదిలి మహారాజా కళాశాలలో బిఏ కన్నడ సాహిత్యంలో రెగ్యులర్గా చదివి పూర్తి చేశాను. ఆ తర్వాత ఉద్యోగ ప్రయత్నం చేసి షుగర్ ఫ్యాక్టరీలో ఆరు నెలలు పనిచేసిన తర్వాత, టైం ఆఫీసర్గా పదోన్నతితో మొత్తం 33 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొని చక్కర కర్మాగారంలో అందరి ప్రశంసలు చూరగొన్నా.

**అంకె గ్రంధాలయంలోని పుస్తకాలు వివరాలు : ఈ లైబ్రరీలో రెండు** మిలియన్లు అంటే 20 లక్షల పైగా పుస్తకాలు ఉన్నాయి, ఈ గ్రంధాలయంలో వివిధ రకాల పుస్తకాలు ఉన్నాయి. వివరాలలోకి వెళితే 8వ శతాబ్దపు కవిరాజు మార్గం నుండి 20వ శతాబ్దపుర్ధన అని పిలువబడే వరకు పాత కన్నడ కవుల రచనలున్నాయి. 1000 పాత కన్నడ కవుల రచనలు ఉన్నాయి. నోబెల్ గ్రహీతల పూర్తి రచనలు, జ్ఞానపీఠ గ్రహీతల సమగ్ర సాహిత్యం, సాహిత్య అకాడమీ రచనలు సేకరించబడ్డాయి.

**గ్రంధాలయ పుస్తకాలు అంకెలలో –**

ఇంగ్లీషు పుస్తకాలు 5,00,000 పైన, కన్నడ సాహిత్య పుస్తకాలు 2,50,000, తెలుగుపుస్తకాలు 45,000, తమిళ పుస్తకాలు 30,000, మరాఠి 20,000, భారతీయ భాషలు 4,00,000 పుస్తకాలు, భుద్ధిజం, క్రిస్టియనిటి 2,000 పుస్తకాలు, జైనిజం 2,000 పుస్తకాలు, మెడికల్ సైన్స్ 5,000, వేద పుస్తకాలు 25,000, జీవిత చరిత్రలు 5,000, విదేశీ పుస్తకాలు 50,000, రామాయణం పై 2,500 రచనలు, మహాభారతంపై 2,000 రచనలు, భగవ ద్గీతపై 2,500 రచనలు అలాగే మహాత్మాగాంధీపై సేకరించబడిన 2,500, జియోగ్రఫీ 5,000, చిల్డ్రన్ బుక్స్ 12,000, వెడ్డింగ్ కార్డ్స్ 5,000 తో పాటు దేశ విదేశాలకు చెందిన 2,000 నాణాలు, ఇంకా ఆరుదైన రచనలు ఈ గ్రంథలయంలో ఉన్నాయి. వేదాలు ఉపనిషత్తులు, పురాణాలు, బ్రహ్మ సూత్రాలు, ఋగ్వేదము యొక్క 36 భారీ సంపుటాలువంటి ఆధ్యాత్మిక గ్రంధాలు ఉన్నాయి. 4,000 కంటే ఎక్కువ క్రైస్తవ సాహిత్యం, బైబిల్ గ్రంధాలు మరో 4 వేల పైగా ఉర్దూ, ఫర్ శ్రీ సాహిత్య రచనలు, 100 ఖురాన్లు, ఐదువేలకు పైగా వచన సాహిత్యంతోపాటు వీరశైవసాహిత్య రచనలు ఉన్నాయి. కువెంపు గురించి వేలాదిగా ఒకే గేలరీలో ప్రదర్శించబడు తున్నాయి. నోబెల్ గ్రహీతలు పూర్ణచంద్ర తేజస్వి, రాజ్ కుమార్ల పూర్తి రచనలు ఈ గ్యాలరీలో ప్రదర్శించబడ్డాయి. శంకరాచార్య, రామానుజాచార్య, మధ్వాచార్య, త్రైత్వ, ఆదిత విశిష్ట రచనలు లైబ్రరీలో ఉన్నాయి. ముద్రణ ప్రారంభం నుండి అంటే 1850 నుండి 1950 వరకు కన్నడ, ఇంగ్లీష్, తమిళం, తెలుగుతోపాటు ఇతర భాషలలో అన్ని పాత, అరుదైన రచనలు లైబ్రరీలో ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత నాటక రచయిత విలియం షేక్స్పియర్ గురించి 1800 రచనలు లైబ్రరీలో ఉన్నాయి. ఎన్సైక్లోపీ డియా ఆఫ్ బ్రిటానికా, అన్ని భాషల ఐదువేల నిఘంటువులు లైబ్రరీలో ఉన్నాయి. రవీంద్రనాథ్ ఠాగూర్, అరవింద చటర్జీ వంటి 15 మంది బెంగాలీకవుల సాహిత్యం, అనువాద రచనలు ఉన్నాయి. 1900 నుంచి నేటి వరకు ఆదర్శవంతమైన కన్నడ వార్త పత్రికలు ఉన్నాయి. సుధా తరంగతో పాటు అన్ని వార్త పత్రికలు లైబ్రరీలో ఉన్నాయి.

**అంకె గౌడ గ్రంధాలయంలో అరుదైన పుస్తకేతర వస్తువులు:**

అంకె గౌడ కేవలం పుస్తక సేకరణకే పరిమితం కాలేదు. పాత వస్తువుల్ని కూడా ఎంతో ఆసక్తితో సేకరించాడు. ఆయన కొన్ని మంచి అత్యంత అరుదైన ప్రార్ధన నాణాలు కరెన్సీ నోట్లు వస్తువులను సేకరించారు. అందులో పాతకాలం నాటి అణాలు పైసలు రూపాయలు రెండు రూపాయల నోట్లు, ఇత్తడి నాణేలు ఉన్నాయి ఇందులో వివిధ దేశాల కరెన్సీ నోట్లు ఉండటం విశేషము. పాత సినిమా పోస్టులను కూడా ఆయన భద్రపరిచాడు కొన్ని అమూల్యమైన స్టాంపులు కూడా యిక్కడున్నాయి. అంకె గౌడకు పురాణ వస్తువులు అంటే పాతబడిన పనికిరానివి కావు. అవన్నీ గత స్మృతులు. మన పూర్వీకుల జ్ఞాపకాలు, వాటి చుట్టూ అల్లుకున్న జీవితాలు అన్నది ఆయన భావన. అందుకే తాను ఏ ఊరికి వెళ్లినా పాత వస్తువులు కనిపిస్తే చాలు వాటిని వెంటనే తీసుకొస్తాడు. ఇలా ఆయన దగ్గర ఉన్న వాటిల్లో ఇష్టమైన పాత టెలిఫోన్లు పాత టైప్ రైటర్లు వీటితోపాటు ఏండ్ల కిందట విడుదల చేసిన గెజిట్లు కూడా ఉన్నాయి. ఇంకా కొన్ని పత్రికల తొలి ఎడిషన్లు సైతం గౌడ లైబ్రరీలో చూడొచ్చు. వీటితో పాటు అనేక భాషల్లో వచ్చిన రకరకాల భారత రామాయణాలు ఈ లైబ్రరీ ప్రత్యేకత. అరుదైన పాత నాణేలు స్వదేశీ, విదేశీ కరెన్సీ, పాత, కొత్త నోట్లు, 25 వేలకు పైగా తపాలా బిళ్ళలు వున్నాయి. అందువల్ల ఈ లైబ్రరీలో పుస్తకాల ఇల్లు, పుస్తకాల రాజభవనం, సరస్వతి ఆలయం చూడ డానికి దేశం నలుమూలల నుండి విదేశాల నుండి ప్రజలు వస్తారు.

**అంకె గౌడ గ్రంధాలయ నిర్మాణము:**

పుస్తకాల ప్రేమికుడు అంకె గౌడ పుస్తకాల సేకరణను తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పటి నుండే మొదలు పెట్టాడు. మొదటి పుస్తకం కన్నడ సాహిత్యం ధర పావలా (ఇరవై అయిదు పైసలు), కాలికి బలపం కట్టుకొని పుస్తకాల సేకరణకు బెంగుళూరు నగరం తనకు దగ్గర కాబట్టి తీరిక దొరికి నప్పుడల్లా వెళ్ళి పుస్తకాలు కొనుగోలు చేశాడు. మైసూర్ పట్టణంలో ఉన్న స్థలాన్ని కూడా అమ్మేసి జ్ఞాన ప్రతిస్తాన్ పుస్తకాలు కొనడానికి ఉపయోగించాడు. ఆ సైట్ ఇప్పుడు కోట్ల రూపాయల్లో వుంది. ఉద్యోగ విరమణ ద్వారా లభించిన 30 లక్షల రూపాయలు కూడా పుస్తకాలు కొనుగోలుకే ఉపయోగించారు. గ్రంధాలయ నిర్మాణానికి 22 గుంటల విస్తీర్ణంలో ప్రముఖ పారిశ్రా మిక వేత్త శ్రీహరి కోడె, యాభై లక్షల రూపాయలు ఆర్థిక సహ కారంతో గ్రంధాలయం నిర్మితమైంది. అలాగే అరుదైన పుస్తకాలను భద్రపరచడానికి 100 కు పైగా ఇనుప బీరువాలను కూడా కోడె అందించారు. అంకె గౌడ మొత్తం గ్రంధాలయ పుస్తకాలు, భవనం, నిర్వహణ సామగ్రికై తన జీవితంలో అనేక కోట్ల రూపాయలను వెచ్చించాడు.

**అంకె గౌడ జ్ఞాన ప్రతిస్తాను లైబ్రరీ పనివేళలు:**

ఈ గ్రంధాలయం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయం త్రం ఆరు గంటల వరకు పనిచేస్తుంది. బాలల నుండి విద్యార్థులు, పరిశోధకులు, విద్యా వేత్తలు సైతం సమాచారం కోసం యిక్కడకు వస్తారు. అంకె గౌడ రోజుకు 15 గంటలకు పైగా ఈ లైబ్రరీలోనే తన పుస్తకాల యాజమాన్యం, నిర్వహణకై వెచ్చిస్తున్నారు, గ్రంధాలయం ఒక దేవాలయం కంటే గొప్పగా, ఒక పూజారి వలె జ్ఞాన సేవకు అంకితమై సేవలందిస్తున్నారు.

**జ్ఞాన ప్రతిస్తాన్ను సందర్శించిన ప్రముఖులు పాఠకులు:**


పుస్తక ప్రియులు, విద్యావేత్తలు,పరిశోధకులు, వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు, విద్యార్థులు పోటీ పరీక్ష అభ్యర్థులు ఐఏఎస్., ఐపీఎస్ విద్యార్థులు ప్రతిరోజూ లైబ్రరీ సందర్శిస్తారు. ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల పుస్తకాలు ర్యాకులలో సర్దాలి. అప్పటి ముఖ్యమంత్రులు సదానంద గౌడ, కుమారస్వామి కూడా వారి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేశారు, రాహుల్ గాంధీ కూడా సందర్శించాడు. అన్ని మీడియా, పత్రికలు లైబ్రరీలపై గొప్ప ఆసక్తి కనబరచాయి. విదేశాల్లో సైతం లైబ్రరీకి తగినంత ప్రచారం జరిగింది. సభ్యత్వ రుసుం లేకుండా అందరికీ అందుబాటులో వుంటూ, పరిశోధకులు, విద్యార్థులు, పౌర సేవ సంస్థలు, న్యాయమూర్తులు ఆకర్షిస్తోంది. నాటి కర్ణాటక ముఖ్యమంత్రి సదానంద గౌడ విచ్చేసి అంకె గౌడ చేస్తున్నటువంటి సేవలను కొనియాడి 25 లక్షలు రూపాయలు గ్రంథలయ ఆధునీకరణ కోసం కేటాయించడం జరిగింది. మే 27వ తారీకున 2010వ సంవత్సరంలో నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంకటా చలయ్య ఈ పుస్తకాలయాన్ని సందర్శించి అంకెగౌడ సేవలను కొనియాడారు. డ్రెస్సెస్ మీట్ అనే అమెరికా దేశస్థుడు విచ్చేసి ఈ గ్రంథలయంలో ఉన్న పుస్తకాలు తాజ్మహల్ కంటే గొప్పగా ఉ న్నాయని కొనియాడారు. ఈ గ్రంథలయం పై ఇప్పటివరకు వివిధ పత్రికలలో 567 వ్యాసాలు ప్రచురించారు. నలుగురు డాక్టరేట్లు పొందారు.

**అంకె గౌడకు వరించిన అవార్డులు:**

జ్ఞాన సంరక్షణ సేవకుడు, అంకె గౌడ యిప్పటివరకు వందలాది అవార్డులు అందుకున్నారు. వాటిలో వరల్డ్ రికార్డు, 50 వేల రూపాయల నగదుతో కూడిన కర్ణాటక ప్రభుత్వ జిపి రాజరత్నము సాహిత్య పరిచారక అవార్డు, కర్ణాటక రజోత్సవ అవార్డు, లిమ్కా బుక్ ఆఫ్ అవార్డు, కన్నడ సాహిత్య సమ్మేళన అధ్యక్షుడిగా ఎంపిక, ఎన్నో రాష్ట్ర, జాతీయ గ్రంథలయ అవార్డులు, అఖిల భారత సాహిత్య సమ్మేళనలో గౌరవాలు, అసమాన్య కన్నడిగా అవార్డు, సిరి అవార్డు మరెన్నో ఉన్నాయి.

**వ్యాసకర్త**

శ్రీమతి.ఏలే. నవనీత ,
గ్రంథలయ శాస్త్ర పరిశోధకురాలు, హయత్నగర్, హైదరాబాద్





# అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం.

## పండుగ అందం అంతా ఈ బ్యూటీలోనే..

యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ చాలా తక్కువ సమయమే అయినప్పటికీ ఈ బ్యూటీ మంచి ఇమేజ్ క్రియేట్ చేసుకుందినందమూరి కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించ, టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిది ఈ చిన్నది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ఈ మూవీ తర్వాత వరసగా సినిమాల్లో ఛాన్స్ లు కొట్టేసింది.ఈ అమ్మడు నాగార్జున సరస నా సామి రంగ మూవీలో నటించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇ ఈ సంక్రాంతి పండుగకు భర్త మహాశయులకు అనే సినిమా ద్వారా థియేటర్లో సందడి చేయనుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ నెట్టింట తన అందాలతో హల్ చల్ చేస్తుంది.ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. తన క్యూట్ లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ అందరి మనసు దోచేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మ లంగావోణీలో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది.తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ పీచు కలర్ లెహెంగాలో దిగిన ఫొటోస్ షేర్ చేసింది. ఇక ఆ ఫొటోస్ చూస్తే పండగ వాతావరణం నీలోనే కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.




# మనశంకరవరప్రసాద్.... తొలిరోజు 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. కథేంటంటే..:

శంకరవరప్రసాద్(చిరంజీవి)నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) రక్షణ బాధ్యతల్ని చూస్తుంటాడు. మంత్రి కూడా శంకరవరప్రసాద్‌ని తన కుటుంబసభ్యుడిలా చూస్తుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి వరప్రసాద్.. విడిపోయిన సంగతి తెలుసుకుని, ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలతో కలిసి గడిపేలా ఏర్పాట్లు చేస్తాడు మంత్రి. పీఈటీగా ఆ స్కూల్‌లోకి అడుగుపెట్టిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు చేరువయ్యాడా? అసలు భార్యతో ఎందుకు విడిపోయాడు? వాళ్ల పెళ్లి ఎలా జరిగింది? ఊహ తెలియని వయసులోనే తండ్రికి దూరమైన పిల్లలకు శంకరవరప్రసాదే తమ తండ్రి అనే విషయం ఎప్పుడు తెలిసింది?కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మ్యాన్ వెంకీ గౌడ (వెంకటేశ్)కీ, శశిరేఖకీ సంబంధం ఏమిటి? విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలుసుకున్నారా, లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.


# తనకు కాబోయే భర్త కు 100 ఎకరాల పొలం ఉండాలి

టాలీవుడ్‌లో "లక్కీ హీరోయినుగా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన 'కండిషన్లు పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు, తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. ఇక ఇంటి పనుల విషయంలో కూడా మీనాక్షి తన స్టైల్‌లో కండిషన్స్ పెట్టింది. వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటి పనులు రావాలని చెప్పి నవ్వులు పూయించింది. అబ్బాయికి గతంలో బ్రేకప్స్ ఉన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పొడవుగా ఉండాలని మాత్రం కచ్చితంగా చెప్పింది. రోజుకు రెండు మూడు సార్లు లవ్ ప్రపోజ్ చేస్తూ, గిఫ్ట్స్ ఇచ్చే వ్యక్తే తన "రాజు" అంటూ సరదాగా పేర్కొంది. ఇటీవల కొంతకాలంగా మీనాక్షి చౌదరికి టాలీవుడ్ హీరోలతో ప్రేమాయణం ఉందంటూ పలు రూమర్స్ వినిపించాయి. అయితే వాటన్నింటినీ ఆమె ఖండిస్తూ, పూర్తిగా అబద్ధమని కొట్టి పారేసింది. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. 'అనగనగా ఒక రాజు' సినిమాతో పాటు మీనాక్షి చౌదరి ఇతర భాషల్లోనూ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్న 63వ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే తమిళంలో 'వృషకర్మ' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.




# 'దిరాజాసాబ్ సంక్రాంతి దూకుడు

## నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరిక




పాన్ ఇండియా నటుడు ప్రభాస్ నటించిన లేటెస్ట్ హారర్-కామెడీ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. మారుతి దర్శకత్వంలో జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా మిక్స్‌డ్ టాక్ కలెక్షన్లపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేకపోయింది. తాజాగా ఈ సినిమా నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో అధికారికంగా అడుగుపెట్టింది. విడుదలైన మొదటి రోజే రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ప్రభాస్, తాజాగా నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 201 కోట్ల గ్రాస్ మార్కును అందుకున్నారు. సోమవారం వసూళ్లలో కొంత తగ్గుదల కనిపించినప్పటికీ ఓవరాల్‌గా సినిమా ఇంకా నిలకడగా కొనసాగుతోంది. సినిమాపై విమర్శకుల నుంచి, సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ప్రభాస్ క్రేజ్ ముందు అవేవీ నిలవడం లేదు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ప్రభాస్ వింటేజ్ కామెడీ టైమింగ్, డ్యాన్స్ మరియు మారుతి మార్క్ ఎంటర్టైన్‌మెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్నాయి. ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ మేరకు, చిత్ర బృందం ఇటీవలే ప్రభాస్ 'ఓల్డ్ అవతార్'కు సంబంధించిన సుమారు 11 నిమిషాల నిడివి గల కొత్త సన్నివేశాలను సినిమాకు జత చేసింది. ఈ మార్పు తర్వాత థియేటర్లలో రెస్పాన్స్ మరింత పెరిగిందని, ముఖ్యంగా సెకండ్ హాఫ్ ఇప్పుడు మరింత ఎంటర్టైనింగ్‌గా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

# వణుకు పుట్టిస్తున్న 'మర్దానీ 3' ట్రైలర్!




బాలీవుడ్ సీనియర్ నటి రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో నటించిన పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ 'మర్దానీ 3' ట్రైలర్ తాజాగా విడుదలైంది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శివానీ శివాజీరాయ్ పాత్రలో రాణి ముఖర్జీ మరోసారి విశ్వరూపం చూపించబోతోంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో రెండు సినిమాలు రాగా.. సూపర్ హిట్‌ను అందుకున్నాయి. ఇప్పుడూ తాజాగా మూడో సినిమా విడుదల కాబోతుంది.ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. దేశంలో వేల సంఖ్యలో అదృశ్యమవుతున్న బాలికల చుట్టూ ఈ కథ తిరుగఅబబోతున్నఅబట్లు తెలుస్తుంది. ముఖ్యంగా హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు భయంకరమైన 'బెగ్గర్ మాఫియా' ముఠాల అరాచకాలను ఈ సినిమాలో చూపించనున్నారు. ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న అసలు సూత్రధారి 'అమ్మ' అనే క్రూరమైన మహిళను పట్టుకోవడానికి శివానీ చేసే పోరాటం ఏంటి అనేది ఈ సినిమా కథ. బాలీవుడ్‌లో రాణి ముఖర్జీ ప్రస్థానం 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సినిమాను ఒక మైల్‌స్టోన్‌గా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించింది. అభిరాజ్ మినావాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మించారు. రాణి ముఖర్జీతో పాటు 'శైతాన్ణ ఫేమ్ జానకి బొడివాలా కీలక పాత్రలో కనిపిస్తుండగా, మల్లికా ప్రసాద్ విలన్‌గా మెప్పించనుంది. ఈ చిత్రం 30న ప్రేక్షఅబకుల ముందుకు రాబోతుంది.